ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

క్యాబినెట్ 249 సెం. మీ. వరకు సెం. మీ.	16	4-00
కంట్రాక్టు 250 సెం. మీ. 12 నెలలకు		3-00
కంపెనీ కెంపర్లు, కోర్టు నోటీసులు		5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.	రు.	4-00
స్టాండర్డ్, క్యాబినెట్	రు.	30/-
కంట్రాక్టు 120 స్టాండర్డ్ 12 నెలలకు	రు.	25/-

(సర్చార్జి 10% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంటు మేనేజర్

సంపుటి : 14 సంచిక 83 • సికిందరాబాద్ 28—12—1973 శుక్రవారం • 4 పేజీలు : 14 పైసలు

పట్నాయక్ పథకం అమలుకు అవసరనిధులపై ఢిల్లీలో ముఖ్యమంత్రి చర్చలు

మంత్రిమండలి విస్తరణ గురించి సమాలోచనలకు రాలేదని వివరణ

రాష్ట్ర కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ నియామకం 30 న జరిగే అవకాశం

న్యూఢిల్లీ డిసెంబర్ 27 (పి.టి.ఐ)

రాష్ట్ర అడ్‌హాక్ కాంగ్రెస్‌కమిటీ నూతన సంవత్సరారంభం నుండి పనిచేయడం ప్రారంభించగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు.

గత సంవత్సరం పేర్పాటు ఉద్యమ సందర్భంగా రద్దుచేసిన రాష్ట్ర అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీని ఆదివారంనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మ తిరిగి ఏర్పాటు చేయగలరని ఆయన చెప్పారు.

శ్రీ వెంగళరావు నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతోను, కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మతోను పార్టీవ్యవహారాల గురించి చర్చించారు

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ గురించి తాను కేంద్ర నాయకులతో చర్చించలేదని ఆయన చెప్పారు

రాష్ట్ర సమైక్యత పరిరక్షణకై ఆరు సూత్రాల పథకంలోని అభివృద్ధి సంబంధమైన అంశాలను అమలు పరచడానికి కావలసి నిధులకోసమే తానప్పుడు ఢిల్లీకి వచ్చానని ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు

అంతకుముందు మధ్యాహ్నం ఆయన గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయడానికి, రాష్ట్ర సంపదను అభివృద్ధిపరచే కొత్త ప్రాజెక్టులు పారంభించడానికి అవసరనిధులు సమకూర్చవలసిందిగా ప్రధానిని కోరడమే తన ఢిల్లీ రాక ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు.

కేంద్రసహాయం అవసరాలకు సంబంధించిన పూర్తి అంచనాలు వీసురుకర్చవని కేంద్రమంత్రులతో రేపు పిదిని గురించి చర్చించగలనని శ్రీ వెంగళరావు చెప్పారు.

ఆర్థికమంత్రి శ్రీ నూనెల రామచంద్రారెడ్డికూడా ముఖ్యమంత్రి వెంట ఉన్నారు. కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై.బి. చవాన్‌తో శ్రీ రామచంద్రారెడ్డి రాష్ట్రఆర్థిక అవసరాల గురించి చర్చిస్తారు.

పదిపిట్టీరాగంనుండి మాను రాష్ట్రంలో [illegible] దానినిబట్టి అరు సూత్రాల పథకం అమలుకు పరిస్థితి ఇప్పుడు ఎంతైనా ఉపయుక్తంగా ఉందని ఆయన చెప్పారు

ఎన్. జీ వోలు కూడా సంతోషంగా ఉన్నారు అని కేంద్రోద్యోగులతో సరిసమానంగా వారికి వేతన హెచ్చింపచగలమని ఇటీవలగాను చేసిన ప్రకటనను గురించి ప్రస్తావిసూ ముఖ్యమంత్రిఅన్నారు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల డి. ఎ రేటు హెచ్చింపడంవల్ల రాష్ట్ర ప్రభుత్వంపై పెద్ద భారమే పడగలదని అందుకు కేంద్రం నుండి సహాయాన్ని అర్థిస్తున్నామని ఆయన అన్నారు.

జనవరి ఒకటి తర్వాత బియ్యం ధరలు బాగా తగ్గగలవని ఇతర ఆహార ధాన్యాల ధరలు కూడా తగ్గగలవని ఆయన తన విశ్వాసాన్ని ప్రకటించారు

ఈ జోరు పంటలు కూడా బాగానే ఉన్నాయని ధాన్యసేకరణ కూడా బాగానే సాగుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు ఆహార ధాన్యాల రవాణాపై ఆంక్షల ఎత్తివేతామని మైసూరు మహారాష్ట్ర ప్రాంతాలకు దొంగ రవాణా సాగకుండా అరికట్టడానికి గట్టి

(మిగతా 2వ పేజీలో)

చలిగాడ్పులవల్ల 225 మంది మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పి టి.ఐ)

నేడు రాజధాని నగరంలో చలి గత 22 సంవత్సరాలలోను ఎన్నడూ లేనంతగా తీవ్రంగా ఉన్నది. అత్యల్ప ఉష్ణోగ్రత ఘనీభవనోష్ణో గతకన్నా రెండు డిగ్రీలు (సెంటిగ్రేడ్) తక్కువగా ఉన్నది. గరిష్ట ఉష్ణోగ్రత 11 డిగ్రీలు సెంటిగ్రేడ్.

ఢిల్లీ పరిసర ప్రాంతాలలో మధ్యాహ్నం కూడా పొగ మంచు పడుతూనే ఉన్నది. చలివల్ల ఢిల్లీలో నేడు మరి ఇద్దరు మరణించారు.

ఉత్తర భారతదేశంలో మామూలుగా వీస్తున్న తీవ్ర చలిగాడ్పులవల్ల మరణించినవారి సంఖ్య 225దాకా పెరిగినది. ఉత్తర ప్రదేశ్‌లో మరి నలుగురు మరణించడంతో మృతుల సంఖ్య 68దాకా పెరిగినది. అనేక తటాకాలలో నీరు ఘనీభవించినది.

రాజస్థాన్, బీహార్ రాష్ట్రాలలో 131 మంది మరణించారు.

సింగరేణినుండి ప్రతినెలా తమిళనాడుకు 70 వేల టన్నుల బొగ్గు సరఫరా

జనవరి నుండి అమలునకు యాజమాన్యం సమ్మతి

హైదరాబాద్, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

ఒరిస్సాలో బొగ్గుగనులు జాతీయం కావడంవలనూ, అందుబాటులోఉన్న బొగ్గును హైదరాబాదు రవాణాచేయడానికి ఓడల కొరత ఏర్పడినందువల్లనూ, హైదరాబాద్ సమీపంలోని సింగరేణి బొగ్గుగనుల నుండి అవసరమైన బొగ్గులో అత్యధికభాగం సేకరించుకొనడానికి తమిళనాడు విద్యుచ్ఛక్తి బోర్డు ప్రయత్నిస్తున్నది

ఈ దృష్ట్యా జనవరినుండి నెలకు 70వేల టన్నుల బొగ్గును తమిళనాడుకు రవాణా చేయడానికి సింగరేణి కాలరీల అధికారులు సమ్మతించినట్టు తెలుస్తున్నది.

తమిళనాడు విద్యుచ్ఛక్తి బోర్డుకు ప్రతి నెలా 1 లక్ష 80 వేలటన్నుల బొగ్గు అవసరం అవుతున్నది.

రేషన్‌కార్డులపై నాసిరకం ఆహార ధాన్యాల సరఫరా

అధికారుల దృష్టికితెస్తూ పూనాలో శివసేన ఉద్యమం

పూనా, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

రేషన్‌కార్డులపై లభిస్తున్న ఆహార ధాన్యాలు "నాసిరకానికి" చెందినవనే విషయాన్ని నాయకులదృష్టికి తెచ్చడానికై నేడు శివసేన కార్యకర్తలు రాష్ట్ర శాసనసభ్యులకూ పార్లమెంటు సభ్యులకూ "మైదాలాడ్డులు" పంపిణీ చేశారు. నూతన సంవత్సర కానుకలుగా పంచిపెట్టారు.

రేషన్‌కార్డులపైలభించే బియ్యము, చక్కెర కోటాను పెంచనిపక్షంలో ఆందోళన ప్రారంభిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ నేడు శివసేన కార్యకర్తలు ఊరేగింపు జరిపారు.

కేంద్ర ప్రజాపంపిణీ సహాయమంత్రి శ్రీ మోహన్‌ధారియా గృహంతోసహా పార్లమెంటుసభ్యులు, శాసనసభ్యుల గృహాల ముందుగా ఈ ఊరేగింపు సాగింది.

మహారాష్ట్రకు ఎరువులు అక్రమ రవాణాచేస్తున్న రెండు లారీల పట్టివేత

హైదరాబాద్ డిసెంబరు 27 (పి టి. ఐ)

16వేల బూపాయల విలువగల ఎరువుల బస్తాలు జోన్నులు అన్నసాగర్ నుండి మహారాష్ట్రకు అక్రమ రవాణా చేయబడుతున్న రెండు లారీలను నిఘా విభాగం వారు అటకాయించి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు నేడు విడుదల ఒక ప్రకటన తెలియజేసింది

పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎండగండి గ్రామంలో అక్రమ లావాదేవీలకు ఎరువులను విక్రయిస్తున్న ఒక వ్యాపారిని నిన్న నిఘా విభాగంవారు అరెస్టు చేశారు ఈ సందర్భంగా 2వేల విలువగల సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు కూడా తెలియవచ్చింది.

ఆంధ్రభూమి

ఉత్పత్తి ఖర్చు అధికంగా పెరిగిపోయిన దృష్ట్యాను, ముందుముందు కూడా పెరిగే సూచనలు కనబడుతున్నందువలనను 1974 జనవరి 1వ తేదీ నుంచి మా ప్రకటన రేట్లన్నిటిపై 20 శాతం సర్చార్జి అదనంగా విధింపబడును

మేనేజిమెంటు

చిన్న వర్తకులకు పరపతి సౌకర్యాలపై పరిశీలనకు హామీ

బొంబాయి, డిసెంబర్ 27 (పి.టి.ఐ.)

కేంద్ర ప్రభుత్వం రుణాల మంజూరీపై విధించిన ఆంక్షలవల్ల చిన్న వర్తకులు, వ్యవసాయదారులు, ఉత్పత్తిదారులకువీర్చిన ఇబ్బందులను పరిశీలించగలనని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై బి. చవాన్ నేడు హామీ ఇచ్చారు.

ఈరోజు బొంబాయిలోని సియాన్‌వద్ద లోకమాన్య పాన్‌బజార్ వర్తకుల సంఘం నిర్మించ తలపెట్టిన తమంపాకుల మార్కెట్ భవనానికి శంకుస్థాపన జరుపుతూ చిన్న వర్తకులు, వ్యవసాయదారులు, ఉత్పత్తిదారుల సమస్యలపై వచ్చేనెల 2వ తేదీన జరిగే పభుత్వరంగ బ్యాంకు అధ్యక్షుల సమావేశం పరిశీలించగలదని శ్రీ చవాన్ తెలిపారు.

బొకారో ఉక్కుఫ్యాక్టరీ విస్తరణ పథకానికి కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ డిసెంబర్ 27 (పి టి ఐ)

సాలుకు కోటిటన్నుల ఉక్కు ఉత్పత్తి [illegible] బొకారో ఉక్కు కర్మాగారం విస్తరణ ప్రతిపాదనలను కేంద్ర మంత్రివర్గం నేడు ఆమోదించినది.

బిలాయ్, బొకారో కర్మాగారాల జాతీయ పథకం అమలులో ఇండియాతో సహకారానికై సోవియట్ యూనియన్ ఇటీవల అంగీకరించినది.

బొకారోలో ప్రథమ ఇంగాట్ ఉత్పత్తి

బొకారో ఉక్కు కర్మాగారంలో నేడు మొదటి ఇంగాట్ ఉత్పత్తి అయింది. బొకారో ఉక్కు కర్మాగారానికి సంబంధించి ఇది [illegible]

పూనాలో మోహన్ ధారియా ఘెరావ్

పూనా, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

పూనా మేయర్ నాయకత్వాన ప్రదర్శకులు నేటి మధ్యాహ్నం కేంద్ర ప్రణాళికా శాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్ ధారియాను అరగంటసేపు ఘెరావ్ చేశారు

మునిసిపల్ ట్రాన్స్‌పోర్టు కార్మికుల సమస్యలు ప్రస్తావించడానికి వచ్చిన శ్రీ ధారియా పోలీసు రక్షణతో బయటకు వెళ్ళారు.

కామరాజ్‌తో సి. సుబ్రహ్మణ్యం సంప్రతింపులు

మద్రాసు, డిసెంబర్ 27 (పి. టి. ఐ)

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. కామరాజ్‌తో 45 నిముషాలసేపు మాట్లాడారు.

శ్రీ కామరాజ్‌కు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి మధ్య పాండిచేరి, కోయంబత్తూరు అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికల గురించి స్థూలంగా జరిగిన అవగాహన దృష్ట్యా జరికొన్ని వివరాలను రూపొందించడానికి శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీ కామరాజ్ చర్చలు జరిపారు

ఎన్నికలలో ఉభయ కాంగ్రెసు పార్టీలు అవలంబించ వలసిన విధానాలను గురించి చర్చలు జరిగినాయని శ్రీ కామరాజ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

నౌకాయానం, వాణిజ్య రంగాలలో న్యూజిలాండ్ ఇండియా సహకారం

ఇందిరాగాంధీతో కిర్క్ చర్చలు

న్యూఢిల్లీ డిసెంబర్ 27 (పి. టి. ఐ)

భారత, న్యూజిలాండ్ దేశాల ప్రధానులు నేడు ఉభయ దేశాల మధ్య ఆర్థిక సహకారావకాశాలపై ముఖ్యంగా వాణిజ్య నౌక రంగాలలో సహకారానికి గల విస్తృతావకాశాలపై చర్చించారు.

భారతదేశంలో ఆరు రోజుల పర్యటనపై నేటి మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఢిల్లీచేరుకున్న న్యూజిలాండ్ ప్రధాని నార్మన్ కిర్క్ నేటి సాయంత్రం ప్రధాని ఇందిరాగాంధీతో చర్చలు జరిపారు.

చర్చలు స్నేహ పూర్వక వాతావరణంలో జరిగాయని, వాణిజ్యం, అభివృద్ధి కార్యక్రమాలు, ఆసియా పసిఫిక్ ప్రాంతాలలోని పరిణామాలు మొదలైన అంశాలు చర్చకు వచ్చాయని కిర్క్ చెప్పారు. నేటి చర్చలు 50 నిముషాల సేపు జరిగాయి.

భారత ఉపఖండంలో పరిస్థితులు, యుద్ధ బైదీల విడుదల, ముడిచమురు ధరల పెరుగుదల మొదలైన అంశాలు కూడా పస్తావనకు వచ్చాయి.

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ వక్రుద్దీన్, న్యూజిలాండ్ ప్రధానిని కలుసుకొని, వ్యవసాయం, పాడిపరిశ్రమ అభివృద్ధికి ఉభయ దేశాల మధ్యసహకారావకాశాలపై చర్చలు జరిపారు.

న్యూజిలాండ్ ప్రధాని గౌరవార్థం ప్రధాని ఇందిరాగాంధీ నేటి రాత్రి విందు చేసారు.

త్వరలో 50 రూపాయల కరెన్సీ నోట్లు జారీ

న్యూఢిల్లీ. డిసెంబర్, 27 (పి.టి.ఐ)

50 రూపాయల విలువగల కరెన్సీ నోట్లు జారీచేయాలనే ప్రతిపాదనను కేంద్ర మంత్రి వర్గం నేడు ఆమోదించినది

త్వరలో కొత్త నోట్లు జారీ చేయడం దురదృష్ట కరమని సర్వోదయ నాయకుడు అన్నారు.

రాష్ట్రాలకు స్వయం పాలనాధికారాలపై త్వరలో మహాసభ

జయప్రకాశ్ ప్రకటన

మద్రాస్, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

రాష్ట్రాలకు ఇతోధికంగా స్వపరిపాలనాధికారాలు కోరడానికి త్వరలో జాతీయ మహాసభను ఏర్పాటు చేయగలనని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ ప్రకటించారు.

రాష్ట్రాలకు ఎక్కువగా పరిపాలనాధికారాలు ఉండాలన్న సూత్రంలో తనకు సంపూర్ణ విశ్వాసం కలదని ఆయన అన్నారు.

రాష్ట్రాలకు విస్తృతాధికారాలంటే ప్రధానంగా అని ఆర్థిక సంబంధమైనవేనని, రాష్ట్రాల ఆర్థిక వనరుల వినియోగమై మహాసభలో చర్చ జరుగ గలదని శ్రీ జయప్రకాశ్ తెలిపారు.

రాష్ట్రాలకు అధికారాల సమస్యపై మహాసభలో నిర్మొగ మాటంగా చర్చ జరుగగలదని ఈ విషయం వచ్చినపుడల్లా చేర సమైక్యతకు ప్రమాదం వాటిల్లినదని అర్థాటం చేయడం దురదృష్ట కరమని సర్వోదయ నాయకుడు అన్నారు.

ఫిబ్రవరి 24, 26 తేదీలలో యు.పి., ఒరిస్సాలో పోలింగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పి. టి. ఐ)

ఉత్తర ప్రదేశ్‌తోసహా నాలుగు రాష్ట్రాల విధానసభలకు ఫిబ్రవరి నెలలో ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల కమిషన్ నేడు ప్రకటించినది.

ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా నాగాలాండ్, మణిపూర్ రాష్ట్రాలలో ఫిబ్రవరి 12 నుండి 26వ తేదీమధ్యకాలంలో పోలింగ్ జరుగుతుంది. ఈ కాలంలోనే పుదుచ్చేరిలో కూడా ఎన్నికలు జరుగుతాయి.

నాగాలాండ్‌లో ఫిబ్రవరి 12,14,16 తేదీలలో పోలింగ్ జరుగుతుంది.

ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరి 24, 26 తేదీలలోను, ఒరిస్సాలోను, పుదుచ్చేరిలోను 24వ తేదీన మణిపూర్‌లో ఫిబ్రవరి 20, 23, 25 తేదీలలోను పోలింగ్ జరుగుతుంది.

నాగాలాండ్‌లో మినహా మిగిలిన ఏ రాష్ట్రంలోను ఎన్నికల ఫలితాలు మిగిలిన అన్ని రాష్ట్రాలలోను పోలింగ్ పూర్తయ్యే వరకు ప్రకటించరు

ఎన్నికల పదావాదికార శ్రీ స్వామినాథన్ నేడీ విషయాలు చెప్పారు.

గూడ్స్ రైలుతో మరో రైలింజను ఢీకొన్న ప్రమాదం: డ్రైవరుమృతి

పెద్దపల్లివద్ద దుర్ఘటన

హైదరాబాద్, డిసెంబర్ 27

కాజీపేట-బల్లార్షా మార్గంలో పెద్దపల్లి వద్ద నేటి ఉదయం తెల్లవారుజామున ఒక గూడ్స్‌రైలుకు వెనుకనే స్టీమ్‌ఇంజను మరో డీసెల్‌గూడ్స్ ట్రైయిన్ ఇంజనును ఢీకొన్న ఫలితంగా స్టీమ్‌ఇంజను డ్రైవరు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు.

డీసెల్ ఇంజనులో పనిచేస్తున్న ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఈఇంజను డ్రైవరుకు స్వల్పగాయలు తగిలాయి

డీసెల్ గూడ్స్‌బండి స్టేషన్‌లోకి వస్తుండగా, షంటింగ్‌లోఉన్న మామూలు గూడ్స్ రైలు ఇంజనును ఢీకొన్నది.

ఆరుపెట్టెలు పట్టాలు తప్పినవి.

గాయపడిన వారికోసం వెంటనే వైద్య సహాయం పంపించారు.

ఈ మార్గంలో రాకపోకలు నేటి మధ్యాహ్నం 12-55 గంటలనుండి పునః ప్రారంభమైనవి.

పాసింజర్ రైళ్ళ రాకపోకలలో తగు విధంగా మార్పులు చేసారు.

మునిసిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్‌గా కె. సుబ్రహ్మణ్యం

హైదరాబాద్, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీ కె సుబ్రహ్మణ్యం ఐ. ఎ. ఎస్ పదవీ బాధ్యతలను శ్రీ సి. ఎస్. శాస్త్రినుంచి నేడు స్వీకరించారు.

విద్యుచ్ఛక్తి దొంగవాడకం నిరోధానికి గట్టి చర్యలు

మంత్రి జి. రాజారామ్ వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, డిసెంబర్ 27

విద్యుచ్ఛక్తిని దొంగచాటుగా వాడటాన్ని నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు ప్రారంభించింది.

ట్రాన్స్‌మిషన్‌లో సంభవించే నష్టాలను తగ్గించడానికి కూడా చర్యలు ప్రారంభిస్తున్నట్లు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ రాజారామ్ నేడు పత్రికా విలేకరులకు తెలియజేసారు.

విద్యుచ్ఛక్తిని దొంగచాటుగా వాడటంవల, ట్రాన్స్‌మిషన్‌లో నష్టాలవల్ల రాష్ట్రం ఉత్పత్తి అయినదానిలో 28 శాతం విద్యుచ్ఛక్తిని కోల్పోతున్నదని ఆయన వెల్లడించారు

ఈ విధమైననష్టం ఇతర రాష్ట్రాలలో 15 నుండి 18 శాతం అంతర్జాతీయంగా సంభవిస్తున్న 11 శాతం మాత్రమే ఉన్నదని ఆయన చెప్పారు.

విద్యుచ్ఛక్తిని దొంగచాటుగా వాడినవారికి జరిమానా విధించడం మాత్రమేకాక వారికి విద్యుచ్ఛక్తి సరఫరా తనెక్షన్‌ను శాశ్వతంగా తొలగించేస్తారనికూడా మంత్రి వెల్లడించారు.

మొత్తం 800 మెగావాట్ల విద్యుచ్ఛక్తి అవసరంకాగా రాష్ట్రం ప్రస్తుతం 650 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తున్నదని ఆయన చెప్పారు.

కొత్తగూడెం, ఒకటవ, నాల్గవ యూనిట్‌లు పని ప్రారంభించిన తరువాత ఈ ఉత్పత్తి మరో 60 మెగావాట్లు పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

బలిమెలనుండి ప్రస్తుతం 20మెగావాట్ల విద్యుచ్ఛక్తి లభిస్తున్నదని, మార్చి తరువాత 50మెగావాట్ల లభిస్తుందని ఆయన చెప్పారు.

వచ్చే వేసవిలో అవసరాలు తీర్చుకునేందుకు మైసూరు, కేరళ, ఒరిస్సాల నుండి విద్యుచ్ఛక్తి సరఫరా చేసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తున్నదని ఆయన తెలిపారు.

జంటనగరాల అవసరాలకు సరిపడేలా హుసేన్‌సాగర్ విద్యుచ్ఛక్తి కేంద్రం ఉత్పత్తిని హెచ్చించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

శ్రీశైలం, దిగువసీలేరు, రామగుండం విద్యుత్ కేంద్రాల నిర్మాణంపూర్తయేవరకు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత ఉంటుందని శ్రీ రాజారామ్ తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును అనుకున్నదని కంటె ఒక ఏడాది ముందుగా అంటే 1976లోనే పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని కూడా ఆయన తెలిపారు.

ఎయిర్ లైన్స్ సిబ్బంది సంఘాలతో చర్చలు నేడు కొనసాగింపు

న్యూఢిల్లీ, డిసెంబర్, 27 (పి.టి.ఐ.)

ఇండియన్ ఎయిర్‌లైన్సులో 94 రోజులుగా సాగుతున్న లాకౌట్‌ను తొలగించే ఉద్దేశ్యంతో మేనేజిమెంట్‌కు, ఎయిర్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, ఇండియన్ కమ్మర్షియల్ పైలట్స్ యూనియన్‌కు మధ్య జరిగిన చర్చలు నేడు కూడా అసంపూర్తిగానేముగిసాయి.

ఈ చర్చలు రేపు తిరిగి జరుగుతాయని మేనేజిమెంట్ ప్రతినిధి చెప్పారు.

భారత-బంగ్లాదేశ్ మంత్రుల చర్చలు

న్యూఢిలి. డిసెంబర్ 27 (పి టి.ఐ)

జనము, జనవనరి ఉత్పత్తుల విషయంలోఉభయదేశాలవిధానాలసమన్వయం సాధించే ఉద్దేశ్యంతో బంగాదేశ్ భారత ప్రతినిధివరాలు నేడిక్కడి చర్చలు పారంభించాయి బంగాదేశ్ ప్రతినిధివరానికి మంత్రి శ్రీ షంషుల్‌హక్ భారత ప్రతినిధివరానికి వాణిజ్యమంత్రి శ్రీ దట్టో పాధ్యాయ నాయకత్వం వహిస్తున్నారు

CEAT

సియట్
సైకిల్ అండ్ టిష్
వైర్లు

ఇప్పుడు లభిస్తాయి

మెసర్స్: భారత్ సైకిల్ స్టోర్స్
గాలిగూడ హైదరాబాద్ ఫోన్: 40898

మెసర్స్: పి. ఆర్. పురుషోత్తం అండ్ బ్రదర్స్
ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్ ఫోన్: 41589

మెసర్స్: ఆర్. ఎమ్. ఎస్. బదర్స్
కాచిగూడ సెవన్‌రోడ్, హైదరాబాద్, ఫోన్ 41068

మెసర్స్: ఆనంద్ సైకిల్ స్టోర్
పురానాపూల్, హైదరాబాద్-6. ఫోన్: 48268

పంచాంగం

శుక్రవారం, డిసెంబరు 28

స్వస్తిశ్రీ దాంధిమాన ప్రమాది నామ సంవత్సర పుష్య శుక్ల పంచమి దివారాత్రములు పూర్తి. శ్రవణం మధ్యాహ్నం గం॥ 2-17 ని॥ల వరకు తదుపరి ధనిష్ఠ వర్జ్యం సాయంత్రం గం॥ 6-44 ని॥ల నుండి గం॥ 8-31 ని॥ల వరకు.

దినమంతయూ సర్వ సాధారణముగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారములకు ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, గృహప్రవేశాదులందు మధ్యాహ్నం శుభముకాదు.

మధ్యాహ్న సాయం సమయములు క్రీడారంగ సంబంధ విషయములకూ, బహిరంగ సభలకూ శుభముకాదు.

వ్యాపారరంగం:— వెండి, బంగారములు స్థాళులు, చేర్ల ధర తగ్గును. నూనెలు, నూనెగింజలు, పత్తి, ఉనపనార, యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 28 డిసెంబర్, 1973

ఆర్థిక చిట్కా వైద్యాలు

వాణిజ్య బ్యాంకులూ, సహకార బ్యాంకులతోసహా, అన్నిరకాల బ్యాంకులూ యిచ్చే రుణాలపై రిజర్వుబ్యాంకు ఆకస్మాత్‌గా కొన్ని ఆంక్షలు విధించింది:— రుణాల నియంత్రణకు చర్యలు తీసుకుంది:-ఉన్నపాటున వచ్చి పడిన తాఖీదువల్ల వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో పెక్కు సంస్థలుయిరకాటంలోపడ్డాయి:- అర్థాంతరంగా రుణసౌకర్యాన్ని ఉపసంహరించే సరికి వాటికి చిక్కులు వచ్చాయి:- వాణిజ్య బ్యాంకులు యిచ్చే రుణాల నియంత్రణకై క్రిందటి నెలలో తీసుకున్న చర్యలను యిప్పుడు సహకార బ్యాంకులకు సైతం వర్తింపచేసింది:-వ్యవధి యివ్వకుండా అంక్షల్ని వెంటనేఅమలు చెయ్యడంవల్ల వ్యాపారులచిక్కులు మరింత ఎక్కువైనాయి:- వడ్డీ రేట్లను సైతం రిజర్వుబ్యాంకు [illegible] రిజర్వ్‌బ్యాంకు యిలా ఎందుకు విరుచుకు పడినట్లు? ఆర్థిక రంగంలో అదేపనిగా ప్రవహిస్తున్న కరెన్సీని చాలా భాగం తగ్గించడానికీ ముఖ్యంగా వ్యవసాయ దినుసులలో స్పెక్యులేషన్‌నూ, అక్రమ నిల్వచేసే అవకాశాన్నీ పరిహరించడానికి రిజర్వుబ్యాంకు సంకల్పించింది:— బ్లాక్‌మార్కెటునూ, అధిక ధరలనూ, అరికట్టడానికి సైతం యిదొక పద్ధతి.

సిద్ధాంతరీత్యా చూస్తే,రిజర్వ్ బ్యాంకుచర్య ఆక్షేపించతగినది కాదు:- సంఘం దబ్బు యథేచ్ఛగా వాడుకుంటూ ధనిక స్వాములు వాణిజ్యాన్నీ, పరిశ్రమల్నీ నడిపించి, అపార లాభాలార్జించడం నిజానికి అక్రమం:- వారికి సులభధనం అందుబాటులో ఉండడంవల్ల అనేక అనర్థాలు వస్తున్నాయి:- జాతీయార్థిక వ్యవస్థ సంక్షోభంలో పడిందిరనుక ద్రవ్యరంగంలో గట్టి క్రమశిక్షణ ప్రవేశపెట్టడం అవసరం:- వాణిజ్యరంగంలో "సులభద్రవ్యం" అధిక ధరలకూ, గుప్తధనం పెరుగుదలకూ [illegible]గా దోహదపడుతుంది:- కాని, నేటి నోట్ల మార్పుకానికి అదొక్కటే కారణం కాదు.-ప్రభుత్వం అనుసరిస్తున్న లోటు బడ్జెటు విధానం కూడా ప్రముఖ కారణం:- నిన్ననే ఒక వార్త ప్రచురితమయింది.. కేంద్ర ఆర్థిక మంత్రాలయం ఇలా చెప్పిందని. అటా చదివింది, కథనం సరిచేసి -మంత్రాలయం [illegible] అని గూడా సీరియస్‌గా [illegible] - కథన సారాంశమేమిటి:- 1973-74 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం బడ్జెటులోని [illegible] అంటూ వేసినదానికంటె ఏర్పాటు చేసుకున్న దానికంటె, ఎక్కువగానే ఉంటుందని ఇప్పుడు తేలిందట:- ఎంత ఎక్కువో మాత్రం సూచించలేదు:- అస్పష్టంగా వదిలేశారు:- ఆర్థిక పరిశీలకులకు ఆ సంగతిమొదటి నుండీ తెలుసును:-ఐతే వాళ్లను ప్రభుత్వం నిన్నమొన్నటివరకూ దబాయించి హెచ్చరించింది:- ఇవాళ తనే ఆ శుభవార్త కాస్తా దేశం చెవిలో పడేసింది:- అఖరు నిముషాన చెపితే ప్రజలు మరీ రంగారు పడతారని నెమ్మది నెమ్మదిగా రహస్యాన్ని బైటపెడుతూ— "ఐనాఫరవాలేదు:- ఆర్థిక పరిస్థితులుబ్రహ్మాండంగా మెరుగుపడి, నేడు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయి" అంటూ ప్రజల్ని బుజ్జగిస్తున్నది:- బడ్జెట్ రచనా సమయంలో అంచెలు గారిడీచేసి, లోటు 85 కోట్ల రూపాయిలుంటుందని పద్దులో వ్రాశారు:- ఐతే అప్పటికి కేంద్ర వేతనాల సంఘం నివేదిక వెలువడలేదు:- అంచేత ఆ ఖర్చు చేర్చలేదు:- నివేదిక ఆ తరవాత వెలువడింది:— వేతనాల హెచ్చింపుద్వారా అదనపు వ్యయం సుమారు 300కోట్లరూపాయిలనిచేలింది:- లోటులో యీ మొత్తాన్ని కూడా చేర్చాలి:- లోటు పెరగడానికి కారణం యిదొక్కటేకాదు:- వేరే కారణాలుచాలాఉన్నాయి:- అనేక రంగాలలో ప్రభుత్వ వైఫల్యాలు, దుబారా ఖర్చులు, పబ్లిక్ రంగం పరిశ్రమలలో ఆహార నష్టాలు,రైల్వేసమ్మెలు, ఎయిర్‌లైన్స్ సమ్మెలు,- యిలా చాలా ఉన్నాయి:- వాటన్నింటి వల్లా వచ్చిన ఆర్థిక నష్టం మొత్తాన్ని ప్రభుత్వం ఎటువంటి దాపరికమూ లేకుండా ప్రజలకు చెప్పేస్తేబాగుండును:-ప్రభుత్వం దుబారాను అదుపులో పెట్టేశక్తి ప్రజలకు లేనిమాట వాస్తవమే [illegible] విధానాలవల్ల కలుగుతున్నష్టం ఎంతో స్పష్టంగా తెలిస్తే అదొక సంతృప్తికర:- పైగా బడ్జెటు లోటు భారీగా పెరుగుతుందని కేంద్ర ఆర్థిక మంత్రాలయం హెచ్చరించడంలో ఆంతర్యమేమిటి:- ఈ మధ్యనేకద శ్రీ ద్వారకాప్రసాద్‌ధార్‌గారు ఐదవ ప్రణాళిక అంతిమ రూపాన్ని దేశానికి సమర్పిస్తూ, లోటు బడ్జెటు విధానానికి స్వస్తి చెప్పినట్లు ఖచ్చితంగా ప్రకటించారు:- ఆలాంటి వాగ్దానాలకు విలువ లేదని మళ్ళీ యింకొక్కసారి రుజువైంది.

ఆర్థిక మంత్రాలయం ఒకే గుక్కలో పరస్పర విరుద్ధ విషయాలు చాలా చెప్పింది:-లోటు బడ్జెటు అవసరంతగ్గుతుందట:- వానలు బాగా కురిసి పంటలు బాగా పండాయి కనుక ధరలు తగ్గుముఖం పడతాయట:- విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరుగుతుంది కనుకపారిశ్రామికోత్పత్తి పెరుగుతుందట:-ఆర్థికరంగంలో డిమాండు-సరఫరాలు గాడాపడుతూకానికివస్తాయట:-ఇవన్నీ శుభలక్షణాలు- నిన్నమొన్నటి వరకు చవకగారు దీనికి పూర్తి విరుద్ధంగా చెప్పారు:- ముడిపదార్థాల ధరలు పెరుగుదలా, అనిశ్చితమైన సరఫరా, వాటివల్ల దేశం ఎరికంగా చాలా ఒడిదుడుకుల్ని ఎదుర్కోవలసి వస్తుందన్నారు:- వ్యవహారం "ఏడుగురు కోడళ్ళ"సామెతగా ఉంది:- ఎవరికి లోచినట్లువాళ్ళు చేస్తున్నారు, మాటాడుతున్నారు:- కేంద్రానికి సమగ్రమైన ఆర్థిక పాలసీ, ఆచరణపాలసీ, అంధనాల అభివృద్ధి. పనియోగం పాలసీ- ఏ ఒక్కటీ ఉన్నట్లు దాఖలాలు లేవు.- ప్రజల్ని కరవాలు ఒకొక్కటి ఒకొక్కటి వచ్చి పడుతూంటే, పాలకులు వాటికి [illegible]

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి గత 25 వ తేదీన ఆంధ్రబ్యాంక్ స్వర్ణోత్సవాల సందర్భంగా ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకుడు శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్య చిత్రపటాన్ని ఆవిష్కరించిన దృశ్యం. కేంద్రమంత్రి శ్రీ కొత్తరఘురామయ్య, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, బ్యాంక్ అధ్యక్షుడు శ్రీ కె. కె. నారాయణ్ కూడా చిత్రంలో ఉన్నారు.

రక్షాస్ డివిజన్‌లో ట్రెయిన్లకు రాత్రిపూట పోలీసు కాపలా

జనతాఎక్స్‌ప్రెస్‌లగేజివ్యాన్ లూటీదృష్ట్యాప్రభుత్వ నిర్ణయం

శాసనసభలో ప్రకటన

భోపాల్, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

పశ్చిమరైల్వే రతలామ్ డివిజన్ కొన్ని ప్రాంతాలలో రాత్రివేళ ట్రెయిన్‌లను పోలీసు, రైల్వే రక్షకదళం కాపలాలో నడుపుతున్నారు. బొంబాయి-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ లగేజివ్యాన్‌లు గతవారం లూటీచేసిన సంఘటన దృష్ట్యా రాత్రిపూట ట్రెయిన్‌లలో కాపలా ఏర్పాటు చేసినట్లు నేడు మధ్యప్రదేశ్ విధానసభలో హోంశాఖ సహాయమంత్రి శ్రీ రాంవిజయ ప్రతాప్‌సింగ్ తెలియచేశారు.

సావధాన తీర్మానానికి సమాధానంగా మంత్రి ప్రకటనచేస్తూ, ప్రయాణీకుల భద్రత దృష్ట్యా రాత్రిపూట ట్రెయిన్‌లలో కాపలా [illegible] నెల 20వ తేదీన సంభవించిన జనతా ఎక్స్‌ప్రెస్ లగేజ్ వ్యాన్ లూటీలో కొందరు ప్రయాణీకులను కూడా దోచుకున్నారు.

శ్రీ మహేష్‌తోషి (కాం) శ్రీ మన్నా (సోష) ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై జరిగిన చర్చలో, జబల్‌పూర్ జిల్లాలో గిరిజనులు ఆహారంలేక పస్తులతో కాలం గడుపుతున్నారని కాంగ్రెస్ సభ్యులు చెప్పారు. ఆ జిల్లాలో ఆహార ధాన్యాలుచాలినంతగా లేవనీ, నిరుపేదలైన గిరిజనులకు కొనుగోలు శక్తి అసలేలేదనీ సభ్యులు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ జోక్యం చేసుకుని మాట్లాడుతూ,పంటలుసరిగాపండని కారణంగా జబల్‌పూర్ జిల్లాలో ఆహార ధాన్యాలకు తీవ్ర కొరత ఏర్పడిన సంగతి యదార్థమేనని ఒప్పుకొన్నారు. ఆ జిల్లాలో ప్రభుత్వం గైకొన్న సహాయక చర్యలను ముఖ్యమంత్రి తెలియచేశారు.

జనతా ఎక్స్‌ప్రెస్ లూటీ సంఘటనతో సంబంధంకల పదముగురు వ్యక్తులను అరెస్టు చేశారని, లూటీ చేసిన సరుకులలో కొంతభాగాన్ని స్వాధీనం చేసుకున్నారని శ్రీ రామ్ విజయ ప్రతాప్‌సింగ్ చెప్పారు.

కర్నూలులో సీసాపాల సరఫరా ప్రారంభం

కర్నూలు, డిసెంబర్ 27

కర్నూలు ప్రభుత్వ డైరీ నిన్నటినుండి పట్టణంలో పాలసరఫరా ప్రారంభిస్తున్నదని, ఆ పాడిక్షేత్రం మేనేజరు శ్రీ రాజగోపాలరాజు తెలిపారు.

ప్రస్తుతం పాడిక్షేత్రం మైదుకూరులో గల పాలశీతల కేంద్రంనుండి పాలు తెప్పించుకుంటుందనీ ఒక వారంరోజులలో కర్నూలు, నందికొట్కూరు, పాములపాడు రోడుపొడుగునా పన్నెండు కేంద్రాలు పాల సేకరణ కోసం ఏర్పాటు చేయబడుతాయని శ్రీ రాజు అన్నారు. ఇదిపూర్తి అయిన తరువాత కర్నూలు, నంద్యాల రోడ్లులో కూడా పాల సేకరణకు ఏర్పాట్లు జరుగుతాయి.

ప్రస్తుతము కర్నూలు డైరీకి 12,000 లీటర్ పాలు నిలువచేయ వసతి ఉన్నది. దీనిని త్వరలోనే 25,000 లీటర్లకు పెంచబడుతుందని తెలుస్తున్నది.

అరెస్టయినవారిలో కొన్నిబ్బంది విడుదలకు ఉత్తర్వులు

కేసుల ఉపసంహరణకు రైల్వేమంత్రి ఎల్. ఎన్. మిశ్రా ఆదేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

ఇటీవల లోకోసిబ్బంది సమ్మెకాలంలో అరెస్టయినవారిలో హింసాత్మక చర్యలు, విద్రోహ చర్యలు ఆరోపణలున్నవారిని మినహా మిగతా అందరిని వెంటనే విడుదల చేయాలని రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా చేసిన విజ్ఞప్తులు ముఖ్యమంత్రులకూ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు సందేశాలు పంపారు.

తీవ్రమైన ఆరోపణలున్న పక్షంలో మినహా ఇతరులపై ఉన్న అరెస్టు వారంటును ఉపసంహరించుకోవాలనికూడాఆయన అసందేశంలో కోరారు.

ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్ ఇత్యాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఈసందేశాలు పంపారు

అరెస్టయిన పలువురు లోకోసిబ్బందిని అప్పుడే విడుదల చేసినటుగూడా వార్తలందాయి.

తరరరైల్వేలో బికనీర్ డివిజన్‌లో మినహా మిగతా డివిజన్‌లలో లోకోసిబ్బంది నేడు తమ పనులకు హాజరైనారు.

ఈ ఆందోళన కారణంగా నిలచిపోయిన గూడ్సుబ్యాగన్లను వెంటనే తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

న్యూఢిల్లీ-మద్రాసు గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ నేటి సాయంత్రం నిర్ణీత కాలానికి ఢిల్లీలో బయలుదేరే ఏర్పాట్లయినాయి.

రైల్వే సిబ్బంది సమాఖ్య

అఖిలభారత రైల్వే సిబ్బంది సమాఖ్య, ఇరవై సిబ్బంది సంఘాల ప్రతినిధులురెండు రోజులు జరిగే సమావేశంలో నేడిక్కడ పాల్గొని ఐదుకోర్కెలను ప్రకటిస్తూ వీటిపై సంప్రదింపులకై సమావేశాన్ని ఏర్పాటు చేయాలని రైల్వే బోర్డును కోరారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రభుత్వరంగ పరిశ్రమలలోని సిబ్బందితోలాగే సమానంగా రైల్వే సిబ్బంది జీతాలు పెంచాలనీ, జీవనవ్యయం పెరుగుదల మేరకుగూడికనూరుకానూరు కనుక భత్యం పెంచాలనీ కాజువల్ సిబ్బందిని వెంటనే రెగులర్ జీతాల సిబ్బందిగా ప్రకటించాలనీ, కనీసబోనస్ ప్రకటించి అమలు జరపాలనీ, రైల్వే సిబ్బందికి ప్రభుత్వ సబ్సిడీతో ఆహారధాన్యాల సరఫరాకు ఏర్పాటు చేయాలనీ వారు కోరారు

ఆహార ధాన్యాలకోటా హెచ్చింపునకై ఆందోళన

నాగపూర్ డివిజన్‌లో రైల్వే సిబ్బంది ఎక్కడ రేషన్ షాపులో ఆహారధాన్యాల కోటాను పెంచాలని,కోరుతూ నేడు 8 రోజులకూడా పనిమానివేత సమ్మె జరిపారు కాని పెయిలు, ఎక్స్‌ప్రెస్ రైళ్ళ ప్రయాణానికి ఆటంకమేమీ కలుగలేదు. ఆహార ధాన్యం కోటా హెచ్చింపునకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకూడా నేడిక్కడ పనిమానివేత సమ్మె చేశారు.

రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రదర్శనలు

రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో నేడు దక్షిణ మధ్య రైల్వేలోని సోలాపూర్, హుబ్లి, విజయవాడ, సికిందరాబాద్‌లలో ప్రదర్శనలు జరిగాయి.

జీతాల స్కేళ్ళు పెంచాలనీ, కరువు భత్యం హెచ్చింపాలనీ, బోనస్ చెల్లించాలనీ కోరుతూ వారు ప్రదర్శనలు చేశారు.

సికిందరాబాద్‌లో ఈ సందర్భంగా రైలు నిలయంవద్ద, డివిజనల్ అర్గనైజర్స్ ఆఫీసుల వద్ద ప్రదర్శనలు జరిగిన అనంతరం నేటి సాయంత్రం సికిందరాబాద్ స్టేషన్ సమీపంలో బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు ఎ. వి. కె. చైతన్య, ఎన్. రాఘవేంద్రరావు, ఎస్. కె. అన్నా ఎన్. సుందరేశం ప్రభృతులు ప్రసంగించారు.

రైల్వే సిబ్బంది కోర్కెలను మద్దతు ప్రకటిస్తూ శ్రీయుతులు నరసింహారెడ్డి, మాధవ రెడ్డి, మాధవరావు, సీతలసింగ్ లక్ష్మీ తుర్లపాటి సత్యనారాయణ ప్రసంగించారు. శ్రీ ఎమ్. లోకనాథం ఈ సభకు అధ్యక్షత వహించారు.

ఛాయ్ రామమూర్తి నాయుడు జీవితచరిత్ర ప్రచురణకు నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 27

ఇటీవల దివంగతులైన ఛాయ్ రామమూర్తి నాయుడు జీవిత చరిత్రను ప్రచురించాలని, నగరంలో ని ఒక రోడ్డుకు ఆయన పేరు పెట్టాలనీ కోరాలని ఆయన కుటుంబానికి రాష్ట్రకేంద్ర ప్రభుత్వంనుండి ఆర్థిక సహాయాన్ని అర్థించాలని నిన్న గాంధీ భవన్‌లోజరిగిన రామమూర్తి నాయుడు స్మారక సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి కొండాలక్ష్మణ్ అధ్యక్షత వహించారు. కేంద్ర సహకారశాఖ మంత్రి జి. వెంకటస్వామి రాష్ట్ర మాజీముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

లోకో మెకానికల్ సిబ్బంది కోర్కెలపై ప్రతినిధివర్గం చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

పార్లమెంటు సభ్యులు, లోకో మెకానికల్ సిబ్బంది సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామావతార్ శాస్త్రి నాయకత్వంలో 7 గురు సభ్యులుగల ప్రతినిధివర్గం నిన్న రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ షఫీఅహమ్మద్ ఖురేషీని కలుసుకొని మెకానికల్ సిబ్బంది గత నెల 26న ప్రారంభించిన "నిబంధనల మేరకు పని" ఉద్యమాన్ని గురించి చర్చించారు.

లోకో సిబ్బందికి కూడా పారిశ్రామిక వివాదాల చట్టాన్ని అనువర్తింపజేయాలనీ, నాలవ తరగతి సిబ్బందికి ప్రమోషన్ అవకాశాలు కల్పించాలనీ కోరుతూ మొత్తం ఆరంశాలగల తమ కోర్కెలను వెంటనే సమ్మతించాలని ప్రతినిధివర్గం మంత్రిని కోరింది.

మంత్రి శ్రీ ఖురేషి ప్రతినిధివర్గంతో చాలాసేపు చర్చించారు.

ఈ చర్చలు ఇకముందు కూడా కొనసాగుతాయనీ, కోర్కెలను సమ్మతించే పరిస్థితి ఉన్నట్లు కొనసాగుతుందనీ శ్రీ రామావతార్ శాస్త్రి చెప్పారు.

పాలు మునిగి తేలుతున్నారు:- ఆర్థిక రుగ్మతులకు బైరాగి చిట్కా- వైద్యంచేస్తూ కాలక్షేపం చేస్తున్నారు:- అవకతవక ప్రయోగాలవల్ల ఆర్థికరంగం బాగా దెబ్బతిన్నాయి, పులితింత సంక్షోభంలో పడింది

హైదరాబాదు,న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పునఃప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 27

హైదరాబాద్-న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ వేళ నుండి పునఃప్రారంభించారు. న్యూఢిల్లీ నుండి హైదరాబాదుకు వచ్చే ఎక్స్‌ప్రెస్ రేపు బయలుదేరుతుంది. ఈ రెండు రైళ్లలోనూ దక్షిణ ప్రయాణించే వరకు మద్రాసులింకి ఎక్స్‌ప్రెస్ బోగీలుఉండవు.

బొంబాయిలో అగ్ని ప్రమాదం ఫలితంగా 7 గుర్రాల మరణం

బొంబాయి, డిసెంబర్ 27 (పి. టి. ఐ)

సెంట్రల్ బొంబాయిలోని ఒక అశ్వశాలలోకల పిడుగుగ్రాలు నేటి ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో సజీవంగా కాలిపోయాయి. ఈ అశ్వశాలల భవనంలో పెక్కు వాణిజ్యసంస్థల కార్యాలయాలు ఉన్నాయి. ఎనమిది పైర్ ఇంజన్లు మంటలను అర్పడానికి గంటసేపు పట్టింది. సహాయక చర్యలలో పాలొన్న కొందరు స్వల్పంగా గాయపడినారు. అగ్ని ప్రమాద కారణం ఇంకా తెలియరాలేదు.

ఉద్రిక్తత తప్పించే చర్యలపై గోరే విజ్ఞప్తి

పూనా, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

మహారాష్ట్ర, మైసూరు సరిహద్దు సమస్యపై కేంద్ర ప్రభుత్వం అనుకూలమైన సమస్య ప్రస్తావ ప్రసంగపు ఉద్రిక్తతను తొలగించడంలో రాష్ట్రప్రభుత్వం సహకరించాలని ఉభయ రాష్ట్రాల ప్రజలకు సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. జి. గోరే నేడు విజ్ఞప్తి చేశారు.

ఉభయవర్గాలు మొండిపట్టుదల చూపితే సమస్య పరిష్కారం కష్టసాధ్యం కాగలదని ఆయన అన్నారు.

క్రీడాభూమి

సంతోష్ ట్రోఫీ కేరళ వైపుకు

కాచ్చిన్, డిసెంబర్ 27 (పి. టి. ఐ)

సంతోష్ ట్రోఫీని కేరళగెలుచుకున్నది.

రైల్వే జట్టు రెండు గోలులు మాత్రమే చేయగా, కేరళ జట్టు నేటి రాత్రి జరిగిన ఫైనల్స్ ఆటలో మూడు గోలులుచేసి ఆట గెలుచుకున్నది.

నగరంలో జాతీయ వాలీబాల్ పోటీలు

హైదరాబాద్, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు 1974 ఫిబ్రవరి నెల నుండి 10 వరకు నగరంలో జరుగుతాయని ఆంధ్ర ప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ గౌరవ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. వెంకటాచారి తెలియజేశారు.

అఖిలభారత హైదరాబాద్‌లో నిర్వహించడానికి ఆంధ్ర ప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్‌కు ఢిల్లీ వాలీబాల్ ఫెడరేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ ఆర్. కె. సూది ఆమోదాన్ని త్రివర్ణపతాకాన్ని త్రివర్ణపతాకాన్ని

ఇండియా నేపాల్ వాణిజ్య, ఆర్థిక సంబంధాల సమీక్ష

ఉభయ దేశాలమధ్య చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పి.టి.ఐ.)

భారత నేపాల్‌ల వాణిజ్య, ఆర్థిక సహకార సంబంధాలపై ఉభయదేశాల అధికారులు నేడు ఇక్కడ సమీక్షా పూర్వక చర్చలను ప్రారంభించారు.

నేపాల్ వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి శివనారాయణదాస్ నాయకత్వంలో పదకొండుమంది సభ్యుల ప్రతినిధివర్గం ఈచర్చలలో పాల్గొన్నది. ఈ ప్రతినిధివర్గం నేపాల్ అభివృద్ధికి, నేపాల్ సరుకులను విదేశాలకు ఎగుమతి చేయడానికి, నేపాల్‌కు అవసరమైన సామగ్రిని విదేశాలనుండి దిగుమతి చేసుకొనడానికి భారతదేశం సహకారం సర్వదా అవసరమని తెలియచేసినదని నేపాల్ భారతదేశం సహాయాన్ని కోరినదని నేడు చర్చల అనంతరం విలేకరులకు అధికార ప్రకటనలో తెలియ చేశారు.

వాణిజ్యంలోను ఆర్థికాభివృద్ధి సాధనలోను నేపాల్‌కు భారతదేశం సహాయ సహకారాలు పూర్తిగా ఉండగలవని భారత ప్రభుత్వం నేపాల్‌కు తమచర్చలలో హామీ ఇచ్చినదనీ, నేపాల్ ప్రభుత్వం విధించే సుంకాలలో భారతదేశానికి ఇతరదేశాలకన్నా ఎక్కువ మినహాయింపులను సౌకర్యాలనుకలుగచేస్తుందనీ భారత ప్రతినిధి వర్గం సంతృప్తిని తెలియచేసినదని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

రెండు దేశాలమధ్య వాణిజ్య ఆర్థికసంబంధాలు గమనార్హంగా అభివృద్ధి చెందుతుండటాన్ని ఉభయపక్షాలు నేటి చర్చలలో గుర్తించాయి. 1972-73లో ఈ దేశాల మధ్య 44కోట్ల 55లక్షల మేరకు వాణిజ్యం జరిగినది. 1964-65 లో భారత నేపాల్ మధ్య వాణిజ్యం 28కోట్ల 83 లక్షలు మాత్రమే ఉన్నది 1972-73లో భారత దేశం నేపాల్‌కు 35కోట్ల 7లక్షలు విలువ గల సరుకులను ఎగుమతి చేసినది.

కృష్ణానదీ జలాలపై ట్రిబ్యునల్ అవార్డు రాష్ట్రానికి హానికరం

పార్లమెంటు సభ్యుడు కె. నారాయణరావు ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పి. టి. ఐ)

కృష్ణానదీ జలాల పంపిణీపై ట్రిబ్యునల్ అవార్డు ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు హానికరంగానూ, మహారాష్ట్రకు విశేష లాభదాయకంగానూ ఉందని రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. నారాయణరావు నేడిక్కడ అన్నారు.

ఆయన నేడొక ప్రకటనచేస్తూ ట్రిబ్యునల్ కృష్ణానదిలో 260 టి.ఎం.సి. నీటిని మిగులు జిల్లాల్లో 165 టి.ఎం.సి, మహారాష్ట్రకు 95 టి.ఎం.సి. మైసూరుకు పంచిపెట్టిందనీ, ఇది చాలా అన్యాయమనీ అన్నారు.

వరంగల్‌లో 215 మందికి స్వయం ఉపాధి పథకాల మంజూరు

వరంగల్ డిసెంబర్ 27 (పి. టి. ఐ)

రాష్ట్ర పరిశ్రమలశాఖ నియోగించిన కార్యక్రమ నిర్వహణ సంఘం 15 రోజుల పాటు ఇక్కడ జరపబోవే స్వయం ఉపాధి కల్పన పథకాలకై పెట్టుకున్న 1078 దరఖాస్తులలో 215 దరఖాస్తులను ఎంపిక చేసింది. ఈ దరఖాస్తు దారులు పరిశ్రమలు స్థాపించడానికి రాష్ట్ర పరిశ్రమలశాఖనుండి బ్యాంకుల నుండి ఆర్థిక సహాయం అభిసుంది

ఈ సందర్భంలో మంజూరైన పథకాలలో 84 చిన్నతరహా పరిశ్రమలు, 57 సర్వీసింగ్ సంస్థలు, 84 చిన్న తరహా వాణిజ్య సంస్థలు ఉన్నాయి వీటి అన్నింటికి మొత్తం పెట్టుబడి 14 లక్షల 50వేలు ఈసంస్థలలో మొత్తం 450 మందికి ఉద్యోగవకాశాలు ఏర్పడతాయి.

ముఖ్యమంత్రి చర్చలు

(1వ పేజీ తరువాయి)

బందోబస్తు ఏర్పాట్లు చేశామని కూడా ఆయన తెలిపారు.

కృష్ణానదీ జలాల పంపిణీ వివాదంపై (ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ పరిశీలనలో ఉన్నదని ఇంకా అది రాష్ట్రప్రభుత్వానికి చేరవలసి ఉన్నదని చెప్పి తీర్పుమీద వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు. ఫైనాన్స్ కమిషన్ అవార్డు గురించికూడా ఆయన వ్యాఖ్యానించనిరాకరించారు.

శ్రీ వెంగళరావు నేడు ప్రధానితో కొద్ది సేపు మాట్లాడారు.

తెలుగు ప్రజల గౌరవమర్యాదలను కాపాడుతూ ఎట్టి పరిస్థితిలోనూ రాష్ట్ర సమైక్యతను పరిరక్షించాలని తన ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

ఇక్కడ ఆంధ్ర విద్యాసమితి ఉన్నత పాఠశాలలో ఆయనకు స్వాగతంచెప్పారు.

హైద్రాబాద్ డివిజన్‌లో నేడు జీవితభీమా ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్, డిసెంబర్ 27 (పిటిఐ)

తమ కోర్కెలపట్ల మేనేజిమెంట్ అనుసరిస్తున్న కఠిన వైఖరికి ఆక్షేపణగా, అఖిలభారత జీవితభీమా సిబ్బంది సంఘం ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని హైదరాబాద్ డివిజన్‌కుచెందిన ఎల్.ఐ.సి. ఉద్యోగులు రేపు ఒక రోజు సమ్మె చేస్తారు. వేతనాల స్కేళ్లను మెరుగు పరచాలనీ, 1972—73 సంవత్సరానికి హెచ్చుబోనస్సు చెల్లించాలనీ, జీతంలో ఇంత శాతం అనే పద్ధతిలో ఇండియా అద్దె అలవెన్సు, సిటీ అలవెన్సూ మంజూరుచేయాలనీ, సమగ్ర వైద్య సదుపాయం పథకాన్ని అమలు పరచాలనీ తీవ్ర సిబ్బంది కోరుతున్నారు.

ఇంటర్ మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 27

నేడు ప్రారంభమయిన ఇంటర్ మీడియేట్ సప్లిమెంటరీపరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి 60వేల మంది విద్యార్థులు హాజరవుతున్నారు ఈ పరీక్షలు ఆదివారం 31 వరకు జరుగుతాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల కాచిగూడ సెంటర్‌లో ఐదుగురు అంధ విద్యార్థులు ఈ పరీక్షలు వ్రాస్తున్నారు.

ఇంటర్ మీడియెట్ పరీక్షకు కూర్చునే రెగ్యులర్ విద్యార్థులు ఫైనల్ ఫీజులేదు. పరీక్షకు దరఖాస్తులు పెట్టుకొనే గడువును నవంబర్ 17 వరకు ఇంటర్ బోర్డు పొడిగించినది ఈ పరీక్షలు 19వ ఏప్రిల్ అఖరులో జరుగుతాయి.

జనవాక్యం

ముఖ్యమంత్రి గారి దీక్ష

ఆర్యా,

నేను ప్రభుత్వ వ్యవస్థలో సంఘములో నాటుకొన్న అవినీతినీ లంచగొండితనాన్ని నిర్మూలించాలన్న దృఢ నిశ్చయాన్ని కలిగివున్న శ్రీ వెంగళరావుగారు అభినందనీయులు.

ప్రభుత్వ కార్యాలయాలలో ఈ రోజు ఎట్టి పని జరగాలన్నా లంచము తప్పకుండా కావలసివస్తున్నది. ముఖ్యంగా వ్యవసాయదారులు ఋణాలకోసం అవీసుం చుట్టూ తిరుగుతూ వారి పనులను అటంక పరచుకొనుచున్నారు.

ఇట్టి దురంతాన్ని, దౌర్జన్యాన్ని అవినీతిని నూతన ముఖ్యమంత్రి రూప

ప్రకటన

1-1-74 నుండి 31-12-74 తేదీవరకు గల గడువుకు హైదరాబాదు నాంపల్లి సూపర్ బజారు నుండియు సూపర్ బజారు ఓల్డ్ సిటీ బ్రాంచీల ఆవరణలో స్టాల్ పొందును నిర్వహించుటకు వీలు చేయబడిన తెంద్రు 31-12-1973న తేది సాయంత్రం 5.00 గంటలలోగా దిగువ సంతకం చేసినవారికి చేరునట్లు దరఖాస్తులు పంపగలరు. టెండర్ వెంట రు 1000.00/-లు లెక్కించి సెక్యూరిటీ డిపాజిట్‌ను పంపవలెను. ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరునైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మేనేజింగ్ డైరెక్టరుకు హక్కుగలదు. ఇతర వివరాలు మరియు నిబంధనలకు మేనేజింగ్ డైరెక్టరు పర్సనల్ అసిస్టెంట్‌ను సంప్రదించండి.

మేనేజింగ్ డైరెక్టరు

ప్రకటన

1-1-74 నుండి 31-12-1974 తేదీ వరకు గల గడువుకు రాంబాగ్ వద్ద తిపై హైదరాబాద్ సూపర్ బజారునుండి వివిధరకాల బ్యాగేజీ సంచులను మరియు ఖాళీ డబ్బాలను కొనుటకు వీలు చేయబడిన కొటేషన్లు రు. 1000.00/ లు సెక్యూరిటీ డిపాజిట్‌ను పంపవలెను. కొటేషనులు దిగువ సంతకముచేసిన వారికి 31-12-1973న తేదీ సాయంత్రం 5-00 గంటలలోగా చేరవలెను. ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరునైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మేనేజింగ్ డైరెక్టరుకు హక్కుగలదు. ఇతర వివరాలు హైదరాబాదు సూపర్ బజార్ మేనేజింగ్ డైరెక్టరు వి.ఏ.ని సంప్రదించండి.

మేనేజింగ్ డైరెక్టరు



నిజాంసాగర్ గేట్ల ఎత్తు పెంచేపని

జూన్‌లోగా పూర్తి

జనవరి 2వ తేదీన ముఖ్యమంత్రి ప్రాజెక్టును తనిఖీ చేస్తారని శ్రీ రాజారాం వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 27

నిజామాబాద్ జిల్లాలోని నిజామ్‌సాగర్ ప్రాజెక్టుగేట్లను వాలుగున్నర అడుగులు ఎత్తుచేసేపని కొట్టిన్నర రూపాయలతో వచ్చే జూన్‌లోగా పూర్తి చేస్తారు.

ఈ విధంగా గేట్లు ఎత్తు పెంచినందువల్ల జలాశయంలోని పరిమాణం పదిహేడున్నర టి.ఎం.సి.కి పెరుగుతుంది. ప్రస్తుత పరిమాణం పదకొండున్నర టి.ఎం.సి మాత్రమే దీనివల్ల ఇప్పటున్న రెండున్నర లక్షల ఎకరాలు ఆయకట్టుకు స్థిరమైన జలాధారం ఏర్పడుతుంది.

ఈ ప్రాజెక్టును నిర్మించినప్పుడు జలాశయంలో 17 టి. ఎం. సీ నీరు నిల్వ చేయడానికి వీలుగా డిజైన్ చేశారు. కాని ఇసుకమేట వేసినందున నీటి పరిమాణం తగ్గినది. ఆ కారణంగా ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో గేట్లు ఎత్తు పెంచేపని ప్రారంభించారు.

ఈ వివరాలను పత్రికలవారికి తెలియపరుస్తూ విద్యుచ్ఛక్తి, శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం ముఖ్యమంత్రి వెంగళరావు జనవరి 2వ తేదీ నాడు నిజామ్ సాగర్‌ను సందర్శిస్తారని చెప్పారు. అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత ఈ ప్రాజెక్టును రీమోడల్ చేసే విషయంపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారు. దీనికి మూడు కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.

సింగూరు ప్రాజెక్టు నిర్మాణంపూర్తయిన తర్వాత నిజామ్‌సాగర్ ఆయకట్టుకు మరో 17 టి.ఎం.సి. నీరు అందుబాటులోకి వస్తుందని మంత్రి చెప్పారు. సింగూరు ప్రాజెక్టు నిర్మాణం పనిని అయిదవ ప్రణాళికలో చేర్చడం జరిగింది.

సిటీ అలవెన్సు కోసం ఆందోళన జరపాలని ఉద్యోగుల నిర్ణయం

హైదరాబాద్, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

సిటీకాంపెన్సేటరీ అలవెన్సు విషయంలో ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా మౌనం వహించడం తీవ్ర అశాంతిగా పరిణమించిందని 22 సిబ్బంది సంఘాలు ప్రాతినిధ్యం వహించే హైదరాబాద్ నగర ఉద్యోగుల కార్యాచరణ సంఘం ప్రకటించింది.

నిన్న జరిగిన ఒక సమావేశంలో కార్యాచరణ సంఘం పై విధంగా విమర్శించినట్లు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్రంలో సుమారుగా సిటీ కాంపెన్సేటరీ అలవెన్స్ సాధించడానికి కోసం పశలవారీగా ఆందోళన ప్రారంభించనున్నట్లు తప్పించి నగరంలోని 40 వేల మంది ఉద్యోగులకు మరాంతరం కనిపించడం లేదని సమావేశం అభిప్రాయ పడింది.

1973 మే నెల నుండే న్యాయంగా తమకు రావలసిన కేంద్ర డి. ఎ. రేట్లను అమలు జరపకపోవడం పట్ల తక్కువ జీతాల వారికి కనీస వేతనాన్ని నిర్ణయించకపోవడం పట్ల సమావేశం తీవ్ర అసమ్మతిని తెలియ జేసింది.

భారతీయ సంస్కృతిపై అమెరికాలో సంత్ తేజవదాస్ ఉపన్యాసాలు

బెంగుళూర్, డిసెంబర్ 27

బెంగుళూరుకు చెందిన సంత్ తేజవదాస్‌జీ రెండు నెలలపాటు అమెరికాలో పర్యటిస్తూ హిందూ మతాన్ని గురించి, హైందవ సంస్కృతి గురించి ఉపన్యాసాలు ఇస్తున్నారు.

ఫిలడెల్ఫియా, వాషింగ్టన్ డి.సి., న్యూయార్క్ దేవాలయాలలో ఆయన కొత్త సంవత్సర ఆరంభంలో ప్రసంగిస్తారు.

బెంగుళూరులో ఇటీవల జరిగిన ఒక ఉత్సవాలు సభలో ప్రసంగిస్తూ, పురాపూర్వ సంస్కృతి లోని ఔన్నత్యాన్ని ప్రజలు గమనించాలనీ, అల్పమైన ఆందోళనలలో కాలం వ్యర్థం చేయవద్దనీ ఆయన ఉద్బోధించారు.

ప్రకాశంజిల్లా గ్రామంలో ప్రేలుడు సంఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 27

ప్రకాశం జిల్లాకు చెందిన గ్రామంలో ఇటీవల సంభవించిన ప్రేలుడు సంఘటనలో అదృష్టవశాత్తు ఇద్దరు వ్యక్తులు మృత్యుముఖం నుండి బయటపడ్డారు. నేడు ఇద్దరు అందిన అధికార సమాచారంవల్ల తెలిసినది.

కోటె ఈశ్వరయ్య అనే వ్యక్తి పి. వెంకటేశ్వర్లు, కె. వెంకటేశ్వర్లు అనే వ్యక్తులను చంపాలన్న ఉద్దేశ్యంతో వారి ఇంటిలో ఈనెల 23న రెండు నాటుబాంబులు నాటారు. అయితే వాటిని పిల్లవాడు తాకక ముందే రెండు కుక్కలు కొరికినందువల్ల ప్రేలుడు సంభవించి అవి మరణించాయి. కాని వీరు మాత్రం బ్రతికి బయటపడ్డారు.

రాజేంద్రనగర్ సమితి ఉపాధ్యాయ సంఘం

హైదరాబాద్, డిసెంబర్ 27

రాజేంద్రనగర్ సమితి ఉపాధ్యాయ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ కె. నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగినది. శ్రీ ఎ. పల్లయ్య కార్యదర్శి నివేదిక, ఆర్థిక నివేదికి చదివి వినిపించారు. ముఖ్యముగా ఈ సమితిలోని అధ్యాపకులు రాజీనామా ఇవ్వడమువల్ల అధ్యక్షుల పదవికి ఉపఎన్నిక జరిగినది. ఉపఎన్నికలో అధ్యక్షపదవికి శ్రీ యం ప్రతాపరెడ్డి ఎన్నికైనారు.

పోచంపాడు కార్మికుల సమ్మె సంకల్పం

హైదరాబాద్, డిసెంబర్ 27

పోచంపాడు నిర్మాణాలపై కార్మిక సంఘం (ఐ.ఎన్.టి.యు.సి. అనుబంధ సంఘం) జనరల్ సంఘం అధ్యక్షుడు శ్రీ జి.ఎస్. ఖాన్, కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. రషీద్ ముఖ్యమంత్రిని కలుసుకొని కార్మికుల కోర్కెలను గురించి ఆయనకు వివరించారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం కాకపోతే జనవరి 15వ తేదీ నుండి సమ్మె చేయాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రికి తెలియజేసారు.

సంప్రదించండి 150 సం త్సరాలు
దారి 5 మాలికి ఆర్ ఎస్ పి
బలము, శక్తి అర్మినియమల ని బలహీనులకు సమ్మతంగాను పత్యేకంగాను నయం చేయగల గుళికలు చెడ్డ వృద్ధి 150 సంవత్సరాల నుండి వస్తూ పారంపర్యమని మరువకండి.
సంప్రదించు వేళలు ఉదయం 9-00 నుండి 1-00 గంటలు
సాయంత్రం 6-00 నుండి 8-00 గంటలు
మోడరన్ డిస్పెన్సరీ ఫోన్ 61401
మొదటి అంతస్తు వెంకటేశ్వరాలిస్ పక్కన, నారాయణగూడ హైదరాబాద్-29

యు.పిలో చలిగాడ్పుల వల్ల మృతుల సంఖ్య 64కు పెరుగుదల

లక్నో, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

గత రెండు వారాలుగా ఉత్తర ప్రదేశ్‌లో వీస్తున్న చలిగాడ్పులవల్ల బారియా, ప్రతాపగఢ్ ప్రాంతాలలో మరో నలుగురు మరణించడంతో మొత్తం మృతుల సంఖ్య 64కు పెరిగింది.

ఈ చలిగాడ్పులు మరో 48 గంటల పాటు వీచే సూచనలున్నాయని వాతావరణ పరిశోధనశాల వారు తెలియజేశారు.

ఇక్కడ మైదాన ప్రాంతాలలో అత్యల్ప ఉష్ణోగ్రత సున్నితదశాంశాల్లో రెండు డిగ్రీలు మాత్రమే నమోదుగా ఉన్నది.

బలూచి నాయకులతో భుట్టో చర్చలు విఫలం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పిటిఐ)

బలూచిస్తాన్‌కు చెందిన నేషనల్ అవామీ పార్టీ ప్రముఖ నాయకులు, పాకిస్తాన్ ప్రధాని భుట్టోకు మధ్య గురువారం రావల్పిండిలో జరిగిన చర్చలు విఫలమైనాయని బి.బి.సి రేడియో ప్రకటించినది.

రహస్యంగా జరిగిన ప్రాథమిక చర్చలకు నేషనల్ అవామీ పార్టీ నాయకులు గౌస్ బక్స్ బిజెంజో, అతావుల్లాఖాన్ మంగల్, బెర్ బక్స్ మరి హాజరైనట్లు చెబుతున్నారు.

గత ఫిబ్రవరిలో అతావుల్లాఖాన్ మంగల్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసిన అనంతరం అగస్టు నెలనుండి ఆ ముగ్గురు నాయకులు నిర్బంధంలో ఉన్నారు. బలూచిస్తాన్‌కు తరలించిన సైనికదళాలను ప్రదర్శనపూర్వకంగా ఉపసంహరించుకోనేదాకా భుట్టోతో రాజకీయ చర్చలు జరుపడానికి ఆ ముగ్గురు నాయకులు నిరాకరించారని బి.బి.సి. వార్తా ప్రసారంలో పేర్కొన్నది.

బలూచిస్తాన్ సమస్యను వాయవ్య సరిహద్దు రాష్ట్ర సమస్యలో ముడిపెట్టకుండా వేరు చేయాలని భుట్టో కోరడం చర్చల వైఫల్యానికి మరొకానొక రెండు రాష్ట్రాల సమస్యలను ఏకకాలంలో పరిశీలించి, పరిష్కరించాలని నేషనల్ అవామీ పార్టీ నాయకులు కోరుతున్నారు.

బలూచిస్తాన్‌లో అతావుల్లాఖాన్ మంగల్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసినందుకు నిరసనగా వాయవ్యసరిహద్దు రాష్ట్రంలో మవులానా ముఫ్తీ మహమ్మద్ మంత్రివర్గం రాజీనామా చేసినందున, ఉభయరాష్ట్రాల సమస్యలను విడదీయరాదని నేషనల్ అవామీపార్టీ నాయకులు వాదించారు.

రేపు లేబర్ ఫోరమ్ సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 27

ఆంధ్రప్రదేశ్ లేబర్ ఫోరమ్ సమావేశం ఈ నెల 29 వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు నారాయణగూడాలోని రాజ్ మహల్ కేఫ్ కాన్ఫరెన్స్‌హాలులో జరుగుతుంది. సభ్యులందరూ సమావేశానికి తప్పక హాజరు కావాలని కార్యదర్శి కోరారు.

కావలెను

1. ఫ్రూట్ లేపన్ పిల్లరు, 5 సంవత్సరాల అనుభవం కల్గి వుండాలి. స్వంతగా డ్రాయింగ్ డీయంట మరియు పనిచేయ కల్గి వుండాలి.
2. మెకానికల్ ఫిట్టర్, మెకానికల్ ఫోర్జింగ్ 10 సంవత్సరాల అనుభవమును కల్గి వుండాలి.
3. 5 గురు పిల్లర్లు. ఈ రంగంలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కల్గి వుండాలి.
4. బాక్స్‌మెన్, ఏ పరిశ్రమలోనైనా కనీసం 5 సంవత్సరాల అనుభవం కల్గి వుండాలి.

సంప్రదించండి:
మిస్టర్ పి. ఆర్. దత్తా చౌధురీ
కేరాన్ మెస్సర్స్ లిమిటెడ్ సూపర్‌వైజర్ అండ్ ఫెర్టిలైజర్స్ పైవేట్ లిమిటెడ్
పీర్ ఆలంఖాన్ రోడ్, హైదరాబాదు
ఫోను: 57061
(Khan & Sons)

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్: శ్రీ కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ

27-12-1973

తెల్ల జొన్నలు	150-00	170-00
దప్పి	—	
పచ్చ "	85-00	105-00
పసుపు	350-00	480-00
కందులు	140-00	150-00
ఎర్ర కందులు చిన్నవి	130-00	140-00
పెసలు	160-00	170-00
మినుములు	160-00	170-00
శనగలు	200-00	228-00
ఉలవలు	85-00	86-00
నెల్లము	140-00	188-00
నజలు	84-00	87-00
రేవలు	89-00	90-00
మొక్క జొన్నలు	90-00	92-00
మిర్చి	250-00	350-00
చింతపండు	350-00	440-00
ఎలిగడ్డ	290.00	350-00
ఉలిగడ్డ	60-00	72-00
పసుపులు	235-00	238-00
నువ్వులు	350-00	401-00
ఆముదాలు	248-00	250-00
పెద్ద కందిపప్పు	225-00	225-00
చిన్న కందిపప్పు	200-00	205-00
మినప పప్పు	225-00	228-00
పెసర పప్పు	245-00	248-00
శనగ పప్పు	235-00	240-00
సిరిశనగ పప్పు	200-00	205-00
దనియాలు	175-00	190-00
జీలకర్రలు	200-00	230-00

నేడే కొనండి
మోంటర్డ్ ఫైన్ విస్కీ
ఎల్లప్పుడూ శ్రేష్ఠతలో తేడాలేనిది

రుచికి స్ట్రాంగైనది మరియు కమ్మనిది

భారత దేశపు
ఏకైక పోర్టబుల్ రేడియోగ్రాము

సహారా లేక సహారా లేదు

భారత దేశమందు గల ఒకే పోర్టబుల్ ట్రాన్సిస్టర్ రేడియోగ్రాము 2-బాండ్ రేడియో, 4-స్పీడ్ బిగ్గరగా ప్లేయర్ ప్రొజెక్షన్‌తో తయారైనది. బ్యాటరితో పనిచేయును లేక హేండిల్‌తో కూడిన అంటెనా రేడియో కలదు.

భారతదేశమునందలి 4-బాండ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ రేడియోగ్రాము, ఎనిమైన్స్ తో లేక బ్యాటరీతో పని చేయుగలదు. సిరామిక్ కార్ట్రిడ్జ్ మరియు నమైక్ స్టైలుకలిగి నమ్మకముతో పని చేయగలదు. చక్కని శబ్దము నిచ్చును

His Master's Voice

72 క్రొన్నటి రికార్డులు అమోఘంపొందిన డీలర్లవద్ద అమ్మకానికి గలవు:- అమోఘ డీలరు.- హైదరాబాద్: లైమ్ "ఎ" న్యూస్, జి పి ఓ ఎదుట, ఆబిడ్ రోడ్, హైదరాబాద్; కాశీనాథ్ రేడియోస్ సులాన్‌బజార్, గుడి సూడియోస్-సౌండ్ అండ్ మ్యూజిక్, లేడీ హైదరీకిడ్ ఎదుట ఐకీర్‌బాగ్, జనరల్ మ్యూజికల్ మార్ట్ మోజంజాహీ మార్కెట్, జి. కె మ్యూజిక్స్ ఆబిడ్‌రోడ్, సికింద్రాబాద్: కాశీదాస్ బి. పురోహిత్, రాష్ట్రపతిరోడ్; రాధిక, రాష్ట్రపతిరోడ్ వరంగల్: రాజా ఎల కానిక్స్ జెపి ఎగ్ రోడ్, నిజామాబాద్ లాక్ రేడియో అండ్ అప్లియెన్సెస్ కుమార్‌గలి-రేడియో సెంటర్ సెంటర్‌రోడ్, ఖమ్మం: సంకటేశ్ రేడియో అండ్ వర్కింగ్ వర్క్స్, గాంధి చౌక్, కృష్ణా ఏజన్సీస్, గాంధి చౌక్ మహబూబ్‌నగర్: శ్రీ లక్ష్మి ఏజన్సీస్.

చమురు సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి సంఘటిత చర్యలు

కార్డ ఉత్పత్తిదార్ల వార్షిక సభలో పాయ్ సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

చమురు సంక్షోభాన్ని, తత్ఫలితంగా పున ఆర్థిక వ్యవస్థపైపడే ప్రభావాన్ని ఎదుర్కొనే నిలదొక్కుకోగలగడానికి మరింత శ్రద్ధతో, కలసికట్టుగా కృషిచేయవలసిన అవసరం ఉన్నదని కార్డ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ టి.ఎ. పాయ్ నేడు అన్నారు.

అఖిల భారత కార్డు, అనుబంధ పరిశ్రమల సంఘం వార్షిక సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ పాయ్ పై విధంగా అన్నారు. "దురదృష్టకరమైన విషయమేమిటంటే మన దేశంలో దేనినీ సంక్షోభంగా పరిగణించము" అని ఆయన అన్నారు. సమస్యలను పరిష్కరించే ఏకైక మార్గం వాటిని మరచి నిద్రపోవడమేనన్న భావన మనలో ఉన్నది. కొన్నిసార్లు మనఅదృష్టం బాగుండి అవి పరిష్కారమైపోతాయి కాని ఈ చమురు సంక్షోభం అలా పరిష్కారం అవుతుందని నేను అనుకోను అని అన్నారాయన.

ఈ చమురు కొరతను మనం అధిగమించడానికి సరిపోయేటంత బొగ్గు మన దేశంలో ఉత్పత్తి అవుతున్నదనుకోవడం తప్పేఅవుతుందని ఆయన అన్నారు. వచ్చే అయిదేళ్లలో మామూలు అవసరాలకు సరిపోయే బొగ్గు ఉత్పత్తి చేసుకోవడానికేఎంతో కష్టపడవలసి ఉంటుంది. బొగ్గు ఉత్పత్తికాక దాని రవాణా కూడా పెద్దచిక్కు సమస్యే. ఉక్కుపరిశ్రమ 59 శాతం బొగ్గును వినియోగిస్తున్నది అయినా ఉత్పాదకశక్తిలో 50 శాతాన్ని కూడా ఉక్కు పరిశ్రమ ఇంకా అందుకోలేదు. మరి పూర్తిఉత్పాదకశక్తిని వినియోగించుకోగలిగితే పరిస్థితి ఎలా అంచనాలు. రవాణాలో ఎదురయే ఇబ్బందులు ఉక్కు ఉత్పత్తిని దెబ్బతీయవచ్చు.

చమురు ధరలో ఇటీవలి పెరుగుదలవల్ల కార్డపరిశ్రమపై పడే ప్రభావాన్ని గురించి పస్తావిస్తూ శ్రీ పాయ్ బస్సులు ఇత్యాది జనసామాన్యం వాడే వాహనాల ఉత్పత్తిని, స్కూటర్లవంటి తక్కువ ఇంధనం అవసరమయే వాహనాలను ఉత్పత్తి చేయవలసిన ఆవశ్యకత ఎంత ఉన్నదో తెలుస్తున్నదని అన్నారు.

ప్రయాణీకుల కార్డ ఉత్పత్తి కొంత తగ్గవచ్చునని అన్నారు.

శత వృద్ధులకు సన్మానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

శతాధిక సంవత్సరాల వయసుగల ఐదుగురిని ఢిల్లీ జూనియర్ ఛాంబర్ ఏర్పాటు చేసిన ఒక ఉత్సవంలో సన్మానించారు.

వీరిలో ఇద్దరు దంపతులుకూడాఉన్నారు. వీరందరిని తిలక్ విగ్రహంనుండి గాంధీ మెమోరియల్ హాల్‌వరకు రథంలో తీసుకువచ్చారు.

వీరిలో 121 సంవత్సరాల వయసుగల శ్రీమతి చన్నాదేవి ఢిల్లీలో అందరికంటె వయసుగల వ్యక్తి అని తెలిసింది.

ఆమె తరువాత అందరికంటే వయోవృద్ధుడైన డాక్టర్ జీవన్‌దాస్ వయసు 110 సంవత్సరాలు.

105 సంవత్సరాలు గల శ్రీ కావల్‌మల్ కల్తా 103 సంవత్సరాలవయసుగల శ్రీమతి విశల్‌బాయి భార్యాభర్తలు.

ఐదవ వ్యక్తి శ్రీమతి లక్ష్మీకౌర్. ఆమె వయసు 106 సంవత్సరాలు.

వీరందరికి రజత మెమెంటోలు బహూకరించారు.(కావల్‌మల్ కల్తా) శ్రీమతి విశల్ బాయి దంపతులు ఇద్దరికీ కలిపి అదనంగా 250 రూపాయలు బహూకరించారు.

కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ సంజీవ్ ఈ సన్మాన సభకు అధ్యక్షత వహించారు.

ప్రత్తి పండించే రైతులకు సబ్సిడీ

హైదరాబాద్, డిసెంబర్ 27

గుంటూరు, ప్రకాశం నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద తాలి సారిగా పత్తిపంటవేసిన రైతులకు క్రిమి సంహారక మందులకై యొకరం ఒక్కింటికి 20 రూపాయల చొప్పున సబ్సిడీ లభిస్తుందని ప్రతిఉత్పత్తికేంద్రం చిన గుంటూరు జిల్లా డిప్యూటీ డైరెక్టరు గత 24వ తేదీన తెలిపారు. అవసరమైన సహాయం కొరకు రైతులు తమజిల్లాకు సంబంధించిన అసిస్టెంటు అగ్రికల్చర్ ఆఫీసర్‌నుకలుసుకోవచ్చునని గుంటూరు డిప్యూటీ డైరెక్టర్ సలహాఇచ్చారు.

బీబీనగర్-నడికూడె రైలుమార్గ నిర్మాణం త్వరలోనే ప్రారంభం

దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్ ప్రకటన

విజయవాడ, డిసెంబర్ 27 (పి.టి.ఐ.)

విజయవాడ సమీపాన కేగన్ మరమ్మతుల కర్మాగారం, బీబీనగర్ నడికూడె కొత్త రైలుమార్గం నిర్మాణాన్ని వీలైంత త్వరగా ప్రారంభించడానికి కృషిచేయగలమని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి. ఎస్. బోర్ నేడిక్కడ చెప్పారు.

విజయవాడ-నిడదవోలు సెక్షన్‌లోని గన్నవరం-ముస్తాబాద మధ్య ఏడుకిలోమీటర్ల జంటరైలు మార్గానికి ప్రారంభోత్సవం జరుపుతూ, రెండుపథకాలవల్ల ఆ ప్రాంతాలలో పలువురికి జీవనోపాధికల్పన గలదనీ, నడికూడె-బీబీనగర్ మధ్యనగల వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేయగలదనీ శ్రీ బోర్ అన్నారు.

గోదావరినదిపై రైలురోడ్డు బిడ్డి నిర్మాణం పట్టే జూన్‌నాటికి పూర్తికాగలదనీ, అప్పటికి హౌరా మద్రాసుమధ్య జంట మార్గాల నిర్మాణంకూడా ముగియగలదనీ, ఇతోధికంగా సరుకులరవాణా, ప్రయాణీకుల ట్రాఫిక్‌కు సరుపడానికి వీలుకలగుతుందనీ ఆయన వివరించారు.

విజయవాడ-నిడదవోలు మధ్య 30పెద్ద 204 చిన్న బ్రిడ్జిలతోసహా 127 కిలోమీటర్ల దూరం జంట రైలుమార్గం నిర్మాణం 21 నెలల్లో పూర్తి కావడం విశేషమనీ ఆయన అన్నారు.

దక్షిణ మధ్యరైల్వేలో ఈ సంవత్సరం జాజీపేట వద్ద లోకో షెడ్డు వైగా బ్రిడ్జితో సహా మొత్తం 17కోట్లరూపాయల ఖర్చుతో నిర్మాణాలు సాగినవని చీఫ్ ఇంజనీర్ (నిర్మాణాలు) శ్రీ రాఘవరావు తమ స్వాగతోపన్యాసంలో అన్నారు.

ఇజ్రేల్‌కు 260 కోట్ల డాలర్ల అమెరికా ఆర్థిక సహాయం

వాషింగ్టన్, డిసెంబర్ 27 (యు.పి.ఐ)

ఇజ్రేల్‌కు మరి 260కోట్ల డాలర్లఆర్థిక సహాయాన్ని అందజేసే బిల్లుపై అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిన్న సంతకంచేశారు. కొరియా యుద్ధానంతరకాలంలో ఇంతపెద్ద ఎత్తున మరే దేశానికి అమెరికా సహాయం అందలేదు.

220కోట్ల డాలర్ల ఆపత్కాల సహాయ నిధులకు అదనంగా 20కోట్ల డాలర్లసైనిక సరఫరాలకు 850 లక్షలడాలర్ల ఆర్థిక సహాయంగాను అమెరికా ఇజ్రేల్‌కు అందజేస్తుంది.

విజయవాడలో కాకాని సంస్మరణసభ

విజయవాడ, డిసెంబర్ 27

నిన్న ఉదయం స్థానిక భగత్‌సింగ్ సేవాదళం కార్యాలయంలోస్వర్గీయ కాకాని వెంకటరత్నం ప్రథమ వర్ధంతి సభ జరిగింది. సేవాదళం అధ్యక్షుడు నూకల రామారావు ప్రసంగిస్తూ కాకాని వెంకటరత్నం సామాన్య రైతు కుటుంబంలో జన్మించి స్వయం కృషివల్లను, అకుంఠిత సేవవల్లను ఉన్నత పదవులను అలంకరించిన ప్రతిభాశాలి అన్నారు, పదవిలో వున్నాలేక పోయినా పేదల ఆదరాభిమానాలు పొందగలిగిన కొద్ది మంది అగ్రనాయకులలో కాకాని ఒకరనీ, ఆయన లేనిలోటు యింతలో తీరేదికాదని శ్రీ రామారావు పేర్కొన్నారు.

శ్రీ కాకాని స్మృతికి శ్రద్ధాంజలిఘటిస్తూ సేవాదళం ఉపాధ్యక్షుడు శ్రీ దాసేం రాజారావు, శ్రీయుతులు దంటు కృష్ణమూర్తి, వి. సుబ్బారావు, ఎస్. వి. మల్లికార్జునరావు ప్రభృతులు ప్రసంగించారు. సేవాదళం ప్రధాన కార్యదర్శి శ్రీ తోట దుర్గారావు వందన సమర్పణ గావించారు.

గుప్తరోగముల చికిత్సా కేంద్రము

శ్రీ పురుషులకు శుభసూచన. పెండ్లికన్న ముందు లేక పెండ్లి తరువాత మీకు సంబంధించిన నరములు బలహీనత లేక అంటువ్యాధులు గమనించి శ్రీ డా॥ దేశ్ ముఖ్ ఎల్ ఎం ఎస్‌ను సంప్రదించండి. పూర్తి యౌవన సంపద పొందండి: నరములు బలహీనతకు ఎలక్ట్రిక్ మిషనులతో చికిత్స చేయబడును. సమయం:ఉదయం9.00నుండి 1.00వరకు సాయంత్రం4.00నుండి8.30గంటలవరకు

రూప్ క్లినిక్

దిల్‌షాద్‌టాకీస్ పక్కన, మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్‌రోడ్ హైదరాబాదు.ఆం.ప. గమనిక: ఆదివారంకూడా తెరచియుండును

sales & service
WATER HEATERS
any make
DECCAN IRON WORKS
Rashtrapathi Road, SECUNDERABAD-3.
PHONE:73447

లోకోసిబ్బంది సంఘం సికిందరాబాద శాఖ సమావేశం వాయిదా

సికిందరాబాద్, డిసెంబర్ 27

రేపుఇక్కడ జెనరల్‌వర్క్‌షాప్‌లో జరగవలసి ఉన్న అఖిలభారత లోకోసిబ్బంది సంఘం సికిందరాబాద్ డివిజన్ శాఖ సదస్సును వాయిదా వేశారు. రహస్యంగా జరిగిన ప్రమాణస్వీకారం, జ్యోతిరాదిత్య [illegible] సమస్యలను పరిష్కరించే ఏకైకమార్గం వాటిని మరచి నిద్రపోవడమేనన్న భావన మనలో ఉన్నది. కొన్నిసార్లు మనఅదృష్టం బాగుండి అవి పరిష్కారమైపోతాయి కాని ఈ చమురు సంక్షోభం అలా పరిష్కారం అవుతుందని నేను అనుకోను అని అన్నారాయన.

[illegible] వాయిదా వేసినట్లు ఈ సంఘం సికిందరాబాద్ శాఖ కార్యదర్శి శ్రీ పి. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

బొగ్గునువినియోగించే ఎరువుల కర్మాగారాల స్థాపనకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

[illegible] ఎరువుల కర్మాగారాలు బొగ్గునువినియోగించుకొనే ఎరువుల కర్మాగారాలను కార్పొరేషన్ వారికి అవసరమైన రక్షణను కల్పించాలని అన్నారు.

కర్ణాటక మహారాష్ట్రాలలో భాషా అల్పసంఖ్యాకులపై జరిగిన దౌష్ట్యకాండను ఆయన ఖండించారు. దీనిపారంగాకల ఈ వివాదాన్ని సవ్యమైన పద్ధతులలో పరిష్కరించాలని మహారాష్ట్ర అభిప్రాయాలను పరానికి వివరించామని హెచ్.కె.పాటిల్ తెలిపారు.

మధ్యప్రదేశ్‌లో అధిక వర్షాలవల్ల 18కోట్ల ఆహారధాన్యాలు నష్టం

మంత్రి వసంతరావు ప్రకటన

భోపాల్, డిసెంబర్ 26 (పి.టి.ఐ)

ఈ సంవత్సరం అధికవరాలవల్ల మధ్యప్రదేశ్‌లో సుమారు 18కోట్ల విలువగల ఆహార ధాన్యాలు నష్టమైనాయని మధ్యప్రదేశ్ ఆహారమంత్రి శ్రీ వసంతరావు కుయికి నిన్న విధానసభలో చెప్పారు.

ధరల పెరుగుదల, ముఖ్యవసర వస్తువుల కొరతలపై జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ పై అంచనాలు తాత్కాలిక నివేదికలపై ఆధారపడినవనీ, వర్షాలవల్ల తొమ్మిది జిల్లాలో ఆహారధాన్యాల నష్టం మరింత హెచ్చుగానే ఉండవచ్చునని అన్నారు.

అహమ్మదాబాద్ జవుళి మిల్లు కార్మికులకు ఉచితంగా వస్త్రాలు

అహమ్మదాబాద్, డిసెంబర్, 27 (పి.టి.ఐ.)

అహమ్మదాబాద్ వస్త్రాల మిల్లులో పనిచేసే 1,20,000 మందికి 1978 సంవత్సరంలోని జీతాల మొత్తం ఆధారంగా 1.001 శాతం అనుపాతం చొప్పున 85 రూపాయల నుండి 110రూపాయలవరకు ఉచితంగా వస్త్రాలను ఉచితంగా ఇవ్వడానికి మిల్లుల యజమానుల సంఘం నిర్ణయించింది.

ఈ వస్త్రాలను డిసెంబరు నెలాఖరులోగాని ఇవ్వనున్నారని వీరికున్న తెలియజేశారు.

బొగ్గు సరఫరా పరిస్థితి మెరుగుపరచడానికి తక్షణ చర్యలు

లక్నో, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

అతి క్లిష్టంగా ఉన్న బొగ్గు సరఫరా పరిస్థితి మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలను తీసుకొంటున్నది. వచ్చే మార్చి నెలలోగా బొగ్గు గనులవద్ద, ఇతర రైల్వే స్టేషనులలోను, బొగ్గు నిల్వల రవాణాకు అవసరమైన నిర్మాణాలు, పెరుగుదలకు అవసరమైన చర్యలు గైకొంటున్నారు.

బొగ్గు వనరుల మంత్రి శ్రీ జి. ఎ. ఖాన్ నేడిక్కడ అధికారులతో జరిపిన చర్చలలో యీ నిర్ణయాలు గైకొన్నారు.

బీహార్ ఎన్నికల్లో హర్షం

నేపాల, డిసెంబర్ 27

కరువుభత్యాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం పట్ల నల్లగొండ జిల్లా నేరేడ గ్రామానికి చెందిన "తరుణ కల్పు సంఘము" హర్షం ప్రకటించింది.

కరువుభత్యం హెచ్చింపు పట్ల హర్షం

నేరేడ, డిసెంబర్ 27

కరువుభత్యాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం పట్ల నల్లగొండ జిల్లా నేరేడ గ్రామానికి చెందిన "తరుణ కల్పు సంఘము" హర్షం ప్రకటించింది.

సరిహద్దు అల్లరులలో నష్టపడినవారికి పరిహారం

మహారాష్ట్ర,కర్ణాటక ప్రభుత్వాలకు మంత్రి ధారియా సూచన

పూనా, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

సరిహద్దు వివాదంపై గడచిన కొన్ని దినాలుగా అమాయకులగు పౌరులకు జరిగిన నష్టానికి తగు పరిహారాన్ని ఇవ్వవలసిన బాధ్యతను మహారాష్ట్ర కర్ణాటక ప్రభుత్వాలు అంగీకరించాలని, ప్రజారోగ్యశాఖ సహాయమంత్రి మోహన్‌ధారియా నిన్న కోరారు.

ఎంప్రెస్ గార్డెన్స్‌లో జరిగిన త్రైమాసిక సమావేశంలో పాల్గొనగా ఆయన భాషా అల్పసంఖ్యాకులకు తగిన రక్షణను కల్పించవలసిన బాధ్యత ఆయారాష్ట్ర ప్రభుత్వాలదని దేశపు ఏభాగంలోనైనా ప్రతి పౌరునికి తనవ్యక్తిత్వ ఉద్యోగాన్ని కోరుకొని పనిచేసుకొనే హక్కుకలదని కోర్టులు వారికి అవసరమైన రక్షణను కల్పించాలని అన్నారు.

కర్ణాటక మహారాష్ట్రాలలో భాషా అల్పసంఖ్యాకులపై జరిగిన దౌష్ట్యకాండను ఆయన ఖండించారు. దీనిపారంగాకల ఈ వివాదాన్ని సవ్యమైన పద్ధతులలో పరిష్కరించాలని మహారాష్ట్ర అభిప్రాయాలను పరానికి వివరించామని మోహన్‌ధారియా తెలిపారు.

గ్రామసభల నిర్మాణం ద్వారా పార్టీ రహిత ప్రజాస్వామ్య వ్యవస్థ

జయప్రకాశ్ నారాయణ్ వివరణ

మద్రాసు, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

రాజకీయ పార్టీలు అగర్వంలేకుండానే ప్రజల ప్రాతినిధ్యం వహించే ప్రజాస్వామ్య పద్ధతిని ఏర్పాటు చేసుకోవడం సాధ్యమేనని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ చెప్పారు.

గాంధీ విద్యార్థి సంస్థ అధ్యర్థనను ఏర్పాటుచేసిన సమావేశంలో పసంగిస్తూ, ప్రస్తుతం అమలు అవుతున్న పద్ధతిని మార్చడం అవసరమనీ, ప్రజలకే అధికారంఉండే వ్యవస్థను సృష్టించాలని శ్రీ నారాయణ్ చెప్పారు.

తాను ప్రతిపాదిస్తున్న విధానం క్రింద రాజకీయ పార్టీల పాత్ర పంచుకు విషయం బోరనవరకే పరిమితమై ఉంటుందని ఆయన చెప్పారు. ప్రతి గ్రామంలో గ్రామసభ ఏర్పడాలి. ప్రతి సామాజిక వర్గానికి గ్రామసభ ప్రతినిధుల మండలి ఉంటుంది. ఆ మండలికి ప్రతినిధులను గ్రామసభలు ఎన్నుకుంటాయి. విధానసభకు పోటీ చేయదానికి అభ్యర్థులను గ్రామసభ ప్రతినిధుల మండలి ఎంపికచేస్తుంది. గ్రామసభ నిర్ణయాలు, గ్రామసభ ప్రతినిధుల మండలి నిర్ణయాలు ఏకగ్రీవంగా ఉంటాయి. ఆ విధంగా ఎన్నికైన అభ్యర్థులు పార్టీ రహిత ప్రభుత్వాన్ని స్థాపించవచ్చునని శ్రీ నారాయణ్ వివరించారు.

త్వరలో ఉపఎన్నిక జరుగనున్న పుదుచ్చేరి, కోయంబత్తూరు నియోజక వర్గాలకు పోటీ, ఎన్నికల స్వేచ్ఛగాను, నిష్పాక్షికంగాను, ఆదర్శ పద్ధతులకు, ఒత్తిడులకు ఆస్కారంలేని విధంగాను జరిగేట్లు చూడవలసిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉన్నదని శ్రీ నారాయణ్ పేర్కొన్నారు.

కనబడుట లేదు

వి. రామదాసు, ఎలక్ట్రిసిటీబిల్ కలెక్టరు అచ్మూరు, 14.12.78వ తేదీ నుండి కనపించుటలేదు. గుర్తులు: [illegible] 37 సం॥ లు. ఎర్రని రంగు [illegible], బుషర్టు ధరించినారు. ఈ తనిని గూర్చి అందరూ మిగుల దిగులుతో నున్నారు. వీరి ఆచూకీ తెల్పిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును

విజయకుమార్
గాంధీరోడ్,
అచ్మూరు పోస్టు, నిజామాబాదు జిల్లా

(ARTEX)

మరకలను మాయంచేస్తూ ఎంతో డబ్బుని వేయండి,
ఏషియన్ పెయింట్స్ వాడి
మీ ఇంటిని వింత వింత సొగసులతో తీర్చిదిద్దండి.

గోడలకు సుస్థిరమైన రక్షణకు—
ఏషియన్ పెయింట్స్

AIYARS-AT 3.388 TV

సినిమా డైరీ

బసంత్	— గీత
చి తాజీ	— గీత
కిరణ్	— గీత
సంగం	— అభిమానవంతులు
మీనర్వా	— అభిమానవంతులు
శాంతి	— గంగ మంగ
రాజేశ్వర్	— గంగ మంగ
దీపక్	— మీనా
అంజలి	— ఏ రకోట పీరుడు
లత	— ఆలం ఆరా
మీరా	— మీనా
పిలార్	— [illegible]
కల్పన	— ఆలం ఆరా
సుదర్శన్	— మాయదారి మలిగాడు
నాగర్	— అందాల రాముడు
అలంకార్	— మీరా
వెంకటేశ	— [illegible]
విశాల్	— బాబీ
అజంతా	— బాబీ
రామకృష్ణ70	— శిల కెక్కనిపూలు
రామకృష్ణ	— నమక్ హరామ్
లోక్	— నమక్ హరామ్
కమల్	— ఆలం ఆరా
నవరంగ్	— మీరా
వ్యాపారిణి	— మీరా
పూజ	— నమక్ హరామ్
[illegible]	— మీరా
[illegible]	— నమక్ హరామ్
[illegible]	— నమక్ హరామ్
[illegible]	— పిక్నిక్
[illegible]	— [illegible]
[illegible]	— [illegible]
[illegible]	— ఏ కెక్కి అవి మ్యూజ్
[illegible]	— [illegible]
[illegible]	— బాలీ మజిల్
[illegible]	— బాలీ మజిల్
[illegible]	— [illegible]
[illegible]	— [illegible]
[illegible]	— [illegible]
[illegible]	— ఇ పీరియల్ పీపుల్

Printed by K. R. Pattabhirao B.A. for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher: K. R. Nandagopal A.M.E.E. Editor: Gora Sastri

ఉక్కు నగరం
ఒక ఉద్యాన నగరం కూడా కాగలదా?



భారతదేశపు ఉక్కు నగరమైన జంషెడ్‌పూర్ ఆదర్శప్రాయంగా విలసిల్లాలనే రూపొందించబడింది.
"చల్లని నీడనిచ్చే చెట్లతో ఉన్నత, విశాలమైన వీధులు నిర్మించాలని మాత్రం మర్చిపోకు. వేయబోయే ప్రతి రెండో చెట్టు త్వరగా పెరిగి పెద్దదయే రకంగా ఉండాలని గుర్తుంచుకో. పచ్చిక బయళ్ళు, తోటలు వేసేందుకు వలసినంత స్థలాన్ని కేటాయించడం మర్చిపోకు."—అని జంషెడ్జీ టాటా తన కుమారుడు దొరాబ్‌కు ఓ ఉత్తరంలో ఆదేశించాడు.
ఆ ఆదేశాలకు ప్రతిరూపమే నేటి జంషెడ్‌పూర్—అది ఉక్కు నగరమేకాదు, ఒక ఉద్యాన నగరం కూడా. కార్మికుల గృహాలు కూడా, డెబ్బయి సంవత్సరాల మునుపు జంషెడ్జీ టాటా వ్యక్తం చేసిన లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణం చేయబడుతుండేవేకాకుండా విస్తరింపబడుతుండేవి.

టాటా స్టీల్

AIYARS-TS.5